

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**చిత్తూరు తిరుపతి**


బుధవారం 23 జులై 2025

పేజీలు 13


కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

కలెక్టర్ సుమిత్‌కుమార్

వివరాలు 4లో..




## అరకొర వైద్యంతో ప్రజల ప్రాణాల మీదకు అమాయక గ్రామీణ ప్రజలే టార్గెట్

**మేజర్ న్యూస్ ప్రతినిధి:** చదివింది కాసింత, చేస్తున్న వైద్యం కొండంత.. హద్దులు చెరిపేసి మరీ ధనార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారట ఆ కొందరు ఆర్ఎంపీలు. ప్రజా వైద్యంలో తామే బాసులు అన్నట్లుగా అర్హతకు మించిన వక్ర వైద్యంతో పై అధికారులకు కూడా తలనొప్పిగా మారారట. కొందరు ఆర్ ఎంపీలు ఏకంగా నిషేధిత మెడిసిన్స్ కూడా ప్రజలకు రిఫర్ చేస్తున్నారని తెలిసింది. ఆ విషయాలకు సంబంధించిన మేజర్ న్యూస్ ప్రతినిధి ప్రత్యేక కథనం ఇలా మెడికల్ బాసులు అంటూ.. ఆర్.ఎం.పి వైద్యుడు అంటే రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్. వీరు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించేందుకు శిక్షణ పొందిన వైద్యులు అని కూడా పేరు ఉంది. వీరు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు, కానీ వీరు కొన్ని వైద్య విధానాలలో పరిమితులను కలిగి ఉంటారు. అయితే కొందరు ఆర్ఎంపీలు పల్లె ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా అలోపతి వైద్యం చదివిన ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా వైద్యం చేసేస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. 5లో

### నిబంధనలు ధిక్కరిస్తే మూసేయిస్తాం..

పెద్దపంజాణి మండల వైద్యాధికారి డాక్టర్ మురళిని సూర్య ప్రతినిధి వివరణ కోరగా పెద్దపంజాణి మండలంలో ఆర్ఎంపీల వైద్యం గురించి ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని ఎవరైనా ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలకు వ్యతిరేకంగా వైద్యం అందిస్తే అటువంటి వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.











## అన్నమయ్య భవన్‌లో టీటీడీబోర్డ్ సమావేశం

- తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణానికి కమిటీ
- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు
- వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణ వ్యయం రూ.10 నుండి 20 లక్షలకు పెంపు
- టీటీడీలో 142 కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి సిఫారస్సు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించేందుకు రూ.4.35 కోట్లు కేటాయించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావుతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, టీటీడీ ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. వివరాలు.తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి మిగతా 8లో..







## శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యేలు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పలువురు తెలంగాణ ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, ధన్ పాల్ సూర్యనారాయణలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## మా బడి మాకే కావాలి..

### – ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజల డిమాండ్

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు నాయకులు, వివిధ గ్రామ ప్రజలు బడులు విలీనం చేయకూడదని డిమాండ్ చేశారు. మండలంలో గోవిందవరం, చెన్నంపల్లి, కోబాక, యం.డి పుత్తూరు, మేర్లపాక, పల్లంపేట, పోతుమానుగుంట. పాఠశాలలు విలీనం చేయకూడదని గ్రామాలు నుండి స్కూల్ ను కొనసాగించాలని అన్ని గ్రామాలు ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు.



# తిరుమలలో నూతన శ్రీవాణి దర్శన టికెట్ల జారీ కేంద్రం ప్రారంభం

**తిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేసేందుకు తిరుమల అన్నమయ్య భవనం ఎదురుగా నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రాన్ని మంగళవారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు టీటీడీ ఈవో జె.శ్యామలరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో నిలబడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో భక్తులకు సులభతరంగా టికెట్లు జారీ చేసేందుకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో రూ.60 లక్షల వ్యయంతో ఈ నూతన కౌంటర్లను నిర్మించినట్లు తెలిపారు.రేపటి నుంచే ఈ కౌంటర్ల ద్వారా భక్తులకు టికెట్ల పంపిణీ ప్రారంభం అవుతుందని, భక్తులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం హెచ్ వీసీ, ఏఎన్సీ ప్రాంతాల్లో భక్తుల సౌలభ్యం కోసం నూతనంగా ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాలను టీటీడీ చైర్మన్ ప్రారంభించి భక్తుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ,టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## బిజెపి జిల్లా కార్యదర్శిగా కాయం హరినాథ్‌రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా కార్యదర్శిగా రామచంద్రపురం మండలం నడవలూరు గ్రామానికి చెందిన కాయం హరినాధ రెడ్డి నియమితులయ్యారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం తిరుపతి జిల్లా పార్టీ పదవుల నియామకాలను విడుదల చేశారు. కాయం హరినాథ్ రెడ్డి 1998 నుంచి పార్టీలో కార్యకర్తగా, నాయకుడిగా, పార్టీ బలోపేతానికి కృషిచేసిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఉంది. పార్టీలో పలు పదవులను అలంకరించారు. గతంలోనూ ఉమ్మడి జిల్లా పార్లమెంటరీ, ఉపాధక్ష్యులు, కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి రెండవసారి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి రెండవసారి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి, పలువురు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి జిల్లాలో పార్టీ బలోపేతానికి, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, కార్యకర్తలను నాయకులను కలుపుకుని పార్టీని ముందుకు తీసుకెళతానని తెలియజేశారు.



## నూతన బోరుకు భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో త్రాగునీటి సమస్య ఎక్కడా రాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో నూతన బోరుకు భూమి పూజ చేయడం జరిగిందని మండలపార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్ తెలిపారు. కుప్పం మండల పరిధిలోని మోట్లచేను పంచాయతి, కొత్తచేను గ్రామంలో నూతన బోరుకు గ్రామస్థులతో కలిసి ప్రేమకుమార్ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్రమణి, మోహన్,శివ, ఎతురాజులు, విభూషణ్, వెంకటేష్, గుణశేఖర్, అనుచక్రవర్తి, ఆర్ముగం మొదలైన వారు పాల్గొన్నారు.

# తిరుమలలో మైసూర్ సంస్థాన్ రాజమాత



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారిని మైసూరు సంస్థాన వారసులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో మైసూర్ సంస్థానం రాజమాత ప్రమోదదేవి, మహా రాజు యధువీర్ కృష్ణ దత్త చామరాజ్ వడయార్‌లు కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా మరోసారి ఎద్దల



**పెళ్ళకూరు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మరోసారి పెళ్లకూరు మండలంలోని పాలచురు గ్రామానికి చెందిన ఎద్దల నరేంద్ర రెడ్డి ని బీజేపీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా వారికి పెళ్లకూరు మండల బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు, మాజీ మండల అధ్యక్షులు గోగుతోట్టి మురళి హృదయపూర్వకమైన అభినందనలు తెలియ చేసారు. ఇలాంటి పదవులు మరెన్నో దక్కించుకోవాలని ఆ భగవంతు దుని ప్రార్ధించారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలవాలని వారిని కోరారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ, మరియు రుద్రాభిషేకం వేద పండితులు మంత్రోచ్ఛా రణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయులు యాదవ్, కృష్ణ స్వామి రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్ల కుప్పం శేఖర్



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్ల కుప్పం శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నియామక పత్రాన్ని పంపడం జరిగింది. శేఖర్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు,జిల్లా అధ్యక్షుడు సామాజిక శ్రీనివాస్,టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కోలా ఆనంద్, చిత్తూరు జిల్లా ఇన్చార్జి విశ్వనాథ్ అలాగే కోర్ కమిటీకి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి ఇంతటి మహత్తర బాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

# వైభవంగా ద్రౌపది అమ్మవారి కళ్యాణం

### - ఉభయదారులుగా కొట్టి నరసింహారెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చుట్టుగుంట రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ద్రౌపతి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఉభయదారులుగా మిట్టూరు గ్రామస్తులు రామాపురంకి చెందిన కొట్టే నరసింహారెడ్డి దంపతులు వ్యవహరించారు వ్యవహరించారు అమ్మవారికి పట్టు వస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు అనంతరం వేదమంత్రాలు నడుమ అమ్మవారి కళ్యాణ తంతు నిర్వహించారు కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ నటుడు నందు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ నటుడు నందు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## చంద్రబాబు నాయుడుతోనే సుపరిపాలన



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు తోనే సుపరిపాలన సాధ్యం అని మండల పార్టీ అధ్యక్షుడు చంగ్రలా యాదవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సూచనలతో మండలంలోని గ్రామపంచాయతీలో సుపరిపాలనకు ముందడుగు కార్యక్రమం ఆర్కేవిబిపేట, ఎంఎం విలాసం పంచాయతీలలో గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలుపై గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే పంచాయతీలో ఇంకా ఏవైనా అభివృద్ధికి పనులు కావాలా అని అలాగే గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.రాజా, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, సోమశేఖర్, ఆర్కే వీబి పేట నాయకులు, హేమంత్ రెడ్డి, చంగల్ రాయలు, ఢిల్లీ బాబు, హరి, ముని, మోహన్ దాస్, కుమార్, లోక, లక్ష్మి పతి, కృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి కరుణాకరన్ ,కార్వేటి నగరం డేటా అనలిస్ట్ కిషోర్ కుమార్, యూనిట్ నెంబర్ 18 యూనిట్ ఇంచార్జ్ రాజా తదితరులు ప్రతి ఇంటికి వెళ్లి మన మంచి ప్రభుత్వం ఇచ్చిన పథకాలను విశదీకరించి చెప్పడం జరిగినది.

## కక్ష సాధింపు కోసమే మిథున్ రెడ్డి అరెస్ట్

**- ఇది రాజకీయ తెరపై కూటమి కుట్రల నాటకం - వేలూరు రాకేష్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభా పక్ష నేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం. కేవలం రాజకీయ కక్ష తోనే ఈ అరెస్టు చోటుచేసుకుంది. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరు రాకేష్ ఖండించారు. ఈ రకమైన చర్యలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను భయ భ్రాంతులకి గురించేసి పార్టీని నిర్వీర్యం చేయాలనుకుంటున్నారని, కానీ ఆ కుట్రలు ఫలించవన్నారు. మిథున్ రెడ్డి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించిన తర్వాత కూడా ఆయనను వేదించడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఏసీబీ కోర్టు ఇచ్చిన అనుమతులను ఉల్లంఘిస్తూ, మానవ హక్కులను పట్టించుకోకుండా వ్యవహరించడం శోచనీయం అన్నారు. నిప్పుతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని, తమ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటొస్తారన్నారు.

## మిథున్ రెడ్డి అరెస్టు చట్ట వ్యతిరేకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఈ కూటమి ప్రభుత్వం అన్యాయంగా. అక్రమంగా అరెస్టు చేశారు అని వైసిపి మైనారిటీ నేత షేక్ సిరాజ్ బాషా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దాయన పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని మంగళవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మిథున్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు.

## ఉన్నత పాఠశాలకు కుర్చీలు బహూకరణ



**గూడూరు, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చిల్లకూరు మండలం వల్లిపేడు ఉన్నత పాఠశాలకు ఖుర్చీలు బహుకరించిన ఎన్ఆర్ఐ గున్నంరాజు సతీష్‌ను ఘనంగా సన్మానివంచారు. మంగళవారం ఉదయం కోట మండలం విద్యానగర్ ఎన్‌బికెఆర్ డిగ్రీ కళాశాల ఆచార్యులు తన తండ్రి గున్నంరాజు సూర్యప్రకాశరావుతల్లి అచ్చుత రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వల్లిపేడు ఉన్నత పాఠశాలకు 20 వేల రూపాయల విలువైన ఖుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మధుకర్ ఎన్ఆర్ఐ పాఠశాల ఉపాధ్యాయులు శేషయ్య, రాజశేఖర్. రోహిణి, అరుణ, వాసవిలతోపాటు విద్యార్థులు సతీష్‌ను ఘనంగా సత్కరించారు.

## తొణుకుమాల గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం తొణుకుమాల గ్రామపంచాయతీలో సూపరిపాల తొలిడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార, గ్రామ సర్పంచ్ బొమ్మళ త్రివిక్రమ్, ఉప సర్పంచ్ అరిపి నేటి విజయభాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగిపాక వెంకటయ్య, ఉపాధ్యక్షులు కావలి వెంకటరమణ, బూతు కన్వీనర్ వదినాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రాగి చంద్రయ్య,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వినయ్ మొగలి గుంట మస్తానయ్య, కో కన్వీనర్ కొండేటి మధు, కార్యకర్తలు, కొలల మని, గోవిందు వెంకటేశ్వర్లు, గంగిపాక వాసు, గోవిందు వెంకటరమణయ్య, కల్లూరు వెంకటరమణయ్య, చెడిమల ధనుష్, కంటేపల్లి రాజయ్య, తుమ్మూరి ముని తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## దేశానికి యువత ఓ ఆస్తి

**- నిరుద్యోగ నిర్మూలనే తెదేపా సర్కార్ లక్ష్యం**
**- నిరుద్యోగులు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రాష్ట్రంలో 20 లక్షల మందికి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంగళవారం కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలనకు కడ (కుప్పం డెవలప్మెంట్ అథారిటీ), 1 ఎం 1 బి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ,కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నంలు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కుప్పం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా, కడ కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 1ఎం,1బి సంస్థ ఆధ్వర్యంలో, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కడ, ఏపిఎస్ఎస్ డిసి సహకారంతో నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 30కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతను నేరుగా నియమించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఐటీ, ఫార్మా, రిటైల్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలు అభ్యర్థులకు అందించబడ్డాయి. సుమారు 500 మందికిపైగా యువత పాల్గొని అవకాశాలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి చిత్తూర కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ , కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, డా. సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ , ప్రముఖ కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు, కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్య అథితులుగా హాజరయ్యారు.

## విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలం లోని పనపాకం పంచాయతీలోని అరిగిలవారి పల్లి ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, అదేవిధంగా పనపాకంపేటలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. మండలం వైస్ ఎంపీపీ బొజ్జ వెంకటరత్నం,యస్వీ జూపార్కు మాజీ డైరెక్టర్ మణియాదవ్, పనపాకం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజువాణి,రిటైర్డ్ హెచ్ఎం అరిగిల రామచంద్రయ్యలు మంగళవారం ఉదయం ఒకటి,రెండు తరగతులకు, అంగన్వాడి కేంద్రాలకు,నోట్ బుక్స్,పెన్సిల్స్,పలక బలపం ప్యాకెట్ లను, సాయిబాబా గుడి ధర్మకర్త జవ్వాజి సాంబశివయ్య, పనపాకం హైస్కూల్ మాజీ యస్ యంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు సౌజన్యముతో అందజేశారు. అరిగినవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో చంద్రగిరి ,పలక, బలపం ప్యాకెట్ లను,ప్రాథమిక పాఠశాలలోని నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ లను, విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోరిటైర్డ్ హెచ్ఎం అరిగిల రామచంద్రయ్య, జవ్వాది శాంబయ్య, పనపాకం హైస్కూల్ మాజీ యస్ యంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు, అనసూయ, కెశాంతి, గీత, సురేష్, బి.చిట్టిబాబు, కృష్ణకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ స్నాతకోత్సవం నిర్వహించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ స్నాతకోత్సవంపై అధికారులు పట్టించుకోవడంలేదని, విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని జీఎస్ఎన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడును మంగళవారం కలసి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో 62వ కాన్వకేషన్ నిర్వహించారని, అప్పటి నుంచి కాన్వొకేషన్ నిర్వహించకుండా జాప్యం చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. డిగ్రీ, పీజీ పూర్తి అయిన పేద విద్యార్థులు ఇన్ అడ్వాన్స్ ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతూ ధృవపత్రాలను తీసుకోలేకపోతున్నారని వాపోయారు. కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు కాన్వకేషన్ సర్టిఫికెట్ కోసం వర్సిటీ పరిపాలనా భవనం చుట్టూ తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు చొరవ చూపి స్నాతకోత్సవాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. వినతి ఇచ్చిన వారిలో నాయకులు చంద్రశేఖర్ నాయక్, సురేంద్ర, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ పరిపాలనలో మైనారిటీలు అభివృద్ధి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి ముస్లిమ్ మైనారిటీలు తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ టిడిపి పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ని శ్రీకాళహస్తి మైనారిటీ నాయకులు మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనారిటీలు సంక్షేమం కోసం టిడిపి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముస్లిమ్స్ అభివృధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా టీడీపీ అధినేత అనేక కార్యక్రమాలు చేసినట్టు గుర్తు చేశారు. తాజాగా ప్రత్యేక మైనారిటీ యూనివర్సిటీ ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం గొప్ప వరం అన్నారు. హజ్ హౌస్ నిధులు మైనారిటీ సబ్సిడీ లోన్లు. ఇమాములకు మౌజన్లకు గౌరవ వేతనం. అనేక సంక్షేమ పథకాలు ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిమ్ మైనారిటీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎక్కువ మంది ముస్లిం మైనారిటీ పిల్లలకు లబ్ధి చేకూరిందని తెలిపారు ఈ కార్యక్రమంలో షాకిర్ అలీ. ఖాదర్ భాషా. జిలాని భాష. షఫీ. అస్మత్ మస్తాన్, కరీం. ఫ్రూట్ మీర్జా. అబ్దుల్ కరీం. జహీర్. మీర్జా. నయీమ్. ముజీబ్. తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కారు - మోటార్ బైక్ ఢీ ఒకరికి గాయాలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ సమీపంలో మంగళవారం ఉదయం కారు-బైక్ ఢీ కొన్నాయి. ఊహించని ఈ ప్రమాధంలో బైక్ నడుపుతున్న అజయ్ అనే యువకుడికి స్వల్ప గాయాలు తగిలాయి. స్థానికుల వివరాల మేరకు అజయ్ తన బైక్పై రంటన్నగుంట పెట్రోలు బంక్ వద్దకు వెళుతున్నాడు. బ్యారేజ్ వద్ద మలుపు తిరుగుతుండగా అజయ్ ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్న సమయంలో కోట నుంచి వాకాడు వైపుకు వస్తున్న కారు మలుపు వద్ద కనిపించకపోవడంతో బైక్ కారుని ఢీ కొట్టడం జరిగింది. బైక్ తో పాటు కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. ఓవర్ స్పీడ్ కారణంగా ఢీకొట్టడంతో కారులోని బెలూన్లు సైతం ఓపెన్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గాయాలు తగిలిన అజయ్ వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్యామసుందరపురంలో టీడీపీ తొలిఅడుగు

**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామపంచాయతీ



శ్యాంసుందర పురంలోమంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి డోర్ టు డోర్ ప్రచారం చేశారు. టిడిపి జిల్లా మైనార్టీ నాయకులు జలీల్ భాషా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు వివరించి చేయబోయే పనుల్ని కూడా తెలియజేశారు.ప్రభుత్వం ఎలా ఉందంటే బాగుంది చాలా బాగుంది అని కోట మండలం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**LOSS OF DOCUMENTS**

1. S Janardhanraju S/O S Seetharamaraju D No.9-63 V.kota panchayathi patrapalli Grama lekka dhakala Venkatagirikota 13th ward segment-1 and currently enjoying my full possession right in the residential of 18th ward segment-1 AP.517424 here with declare that I have lose my original link documents beanng No.1088/2007 and 2430/2008 at my house shifting if anyone found please contact at above address today onwards o used to certificate copy of link documents 1088/2007 and 2430/2008 for my property transactions of any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from veritas finance v kota branch by pledging my certified copy sale link documents No.1088/2007 and 2430/2008.



## శ్రీవారి సుప్రభాత సేవలో మంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాత సేవలో ఆంధ్రప్రదేశ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## ముక్కంటి సేవలో మంత్రి జనార్దన్ రెడ్డి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు. సతీ సమేతంగా విచ్చేసిన మంత్రికి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఎమ్మెల్యే వారికి ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. గురు దక్షిణామూర్తి సన్నిధానంలో వేద పండితుల ఆశీర్వచనం, స్వామి అమ్మవార్ల చిత్రపటం, శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంత్రి వెంట రంగినేని చెంచయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ అధికారులు ఉన్నారు.



# కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

**30కి పైగా పాల్గొన్న ఉపాధి కల్పన కంపెనీలు**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**
**నియోజవర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశ కల్పనే లక్ష్యం**
**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం కుప్పంలోని కడ కార్యాలయంలో మేగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి







వికాస్ మర్మత్‌లతో కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పంలో ఇటీవల ఉపాధి కల్పనపై కేంద్రీకృతంగా చర్యలు తీసుకుంటూ, స్థానిక యువతకు అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళాలు నిర్వహించబడుతున్నాయని, ఈ చర్యలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు జూలై 21, 2025న ముందస్తు స్క్రీనింగ్ మరియు రిజిస్ట్రేషన్ పూర్తయిందని, జూలై 22న ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని, ఈ జాబ్ మేళాలో 30కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి 500కి పైగా ఖాళీలు వివిధ అర్హతలతో ఉన్న అభ్యర్థుల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదివిన వారు అర్హులని, ఉద్యోగం పొందిన వారికి రూ.14వేలు నుండి రూ.60వేలు వరకువేతనంఇవ్వనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రథమ లక్ష్యంతో, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కడ పిడి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం నందు 300 మంది పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మీరు చేసే ఉద్యోగం చిన్నదైన పెద్దదైన ఆత్మ ధైర్యంతో పనిచేయాలని యువతకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, డా. సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రముఖ కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు, కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్య అథితులుగా హాజరయ్యారు.

# అవిటితనమే శాపమా

**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:** కేవీబీపురం మండల కేంద్రంలోని తిమ్మసముద్రంలోని కాలానికి చెందిన ప్రసాద్ చిన్నతనం నుంచి అవిటితనం వలన చాలా బాధలు పడుతూ డిగ్రీ వరకు చదువుకున్నాడు. కానీ అవిటితనం వలన సరైన ఉద్యోగ అవకాశాలు లేక ఇంటికే పరిమితమయ్యాడు. పెన్షన్‌కు పీహెచ్సీ సర్టిఫికెట్ వైద్యరంగం వారు సర్టిఫికెట్ను 80 శాతం అర్హుడని జారీ చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటువంటి వారికి పెన్షన్, రేషన్‌ను సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దకి అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ మూడు నెలలుగా రేషన్ తనకు అందలేదని సదరు ప్రసాద్ చెప్పడం జరిగింది. సచివాలయ సిబ్బందిని అడిగినా కూడా స్పందించలేదని చెప్పడం జరిగింది ఇంత నిర్లక్ష్య ధోరణికి బాధపడుతూ నాకు పుట్టుకతోనే అవిటితనం ఇంత శాపమా అని బాధపడడం జరిగింది. గత రెండు నెలలుగా తానే వెళ్లి రేషన్ ఇంటికి తెచ్చుకుంటున్నానని ఆయన తెలిపారు. నాకే ఇలా జరిగితే మూల గ్రామ ప్రాంతాల్లో ఇంకా దైయనీయంగా ఉన్న ఇలాంటి వారి పరిస్థితి ఇంకెలా ఉంటుందని వాపోడం జరిగింది. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి లోటు పాటులను సరిచూసుకొని సకాలంలో ఇలాంటి వారికి సేవలను నిర్ణీత సమయంలో అందించే విధంగా చేయాలని సదరు గ్రామ ప్రజలు కోరడం జరిగింది.



### ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పునరుద్ధరణపై

# లోక్‌సభలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్న

**మల్టీ టాస్కింగ్ సిబ్బంది, సాగర మిత్రాలకి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పునరుద్ధరణపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ సమాధానం ఇచ్చారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన 2020-21 నుండి 2024-25 వరకు ఐదు సంవత్సరాల కాలానికి ఆమోదించబడిందని తెలిపారు. ఈ ప్రణాళిక గడువు 31 మార్చి 2025న ముగిసిందని, అయితే 15వ ఆర్థిక సంఘం చివరి వరకు అంటే 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకాన్ని పొడిగించారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం కింద ప్రస్తుతం ఎంతమంది మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పని చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న నైపుణ్యం కలిగిన సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రణాళికలు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య కమిషనర్ కార్యాలయంలో మత్స్య సంపద యోజన రాష్ట్ర కార్యాచరణ విభాగంలో ఒకే ఒక్క మల్టీ టాస్కింగ్ సిబ్బంది పనిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించిందని తెలిపారు. ఈ పథకం నిబంధనల ప్రకారం సిబ్బంది నియామకం పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదిక అని తెలియజేసారు. పథకం వ్యవధి ముగిసిన తరువాత ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను లేదా సర్దుబాటును అంంచే ప్రతిపాదన ఏ కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, "తీరప్రాంతం విస్తారంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'బ్లూ ఎకానమీ' వృద్ధి కోసం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వంటి పథకాలు కీలకమన్నారు. ఇది ఫలితాలివ్వడమే కాకుండా మత్స్య జీవనోపాధులకు తోడ్పడుతోంది కాబట్టి ఈ పథకాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. అలా ఈ పథకాన్ని కొనసాగించని పక్షంలో ఇందులో పని చేస్తున్న అనుభవజ్ఞులైన మల్టీ టాస్కింగ్ సిబ్బంది తోపాటు సుమారు 317 మంది సాగర మిత్రాలకి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.



## హిందూ ధర్మ ప్రచారపరిషత్ నూతన కార్యక్రమాల బ్రోచర్ ఆవిష్కరించిన టీటీడీ ఛైర్మెన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన కార్యక్రమాల బ్రోచర్‌ను టిటిడి ఛైర్మెన్ బీ.ఆర్.నాయుడు ఆవిష్కరించారు. టిటిడి ఈఓ శ్యామల రావు, పలువురు టిటిడి బోర్డు సభ్యులతో కలసి మంగళవారం అన్నమయ్య భవన్‌లోని సమావేశ మందిరంలో ఛైర్మెన్ ఆవిష్కరించారు. ఛైర్మెన్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు పలు కార్యక్రమాలను రూపొందించామన్నారు. విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలపై శిక్షణ ఇచ్చేందుకు సద్గమయ కార్యక్రమాన్ని జూలై 28న ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా టిటిడి ఆలయాలలో మహిళల కొరకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు సమర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని సౌభగ్యం పేరుతో ఆగష్టు 8వ తేదీన ప్రారంభిస్తారన్నారు. వీటితో పాటు అక్టోబర్ 2వ తేదీన మన వారసత్వం, ఆగష్టు 15వ తేదీన సన్మార్గం, ఆగష్టు 31న హరికథా వైభవం, అక్టోబర్ 02న అక్షర గోవిందం, డిసెంబర్ 01న భగవద్గీతానుష్టానం – బోధన, 2026 ఏడాది వేసవి సెలవులలో 16 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు సంప్రదాయ భజనపై భజే శ్రీనివాసం – సంప్రదాయ భజన శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. వీటితో పాటు వన – నిధి, గిరిజనార్థనం లాంటి కార్యక్రమాలను రూపొందించినట్లు ఛైర్మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి అనగాని



**రేణిగుంట, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది. ఇందులో భాగంగా మంగళవారం రేణిగుంట పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే బొజ్జలు సుధీర్ రెడ్డితో కలిసి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరిస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరిస్తూ కార్యక్రమం చేపట్టింది. మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రజలకు అందించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూన్నమని నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి సంతకం తోనే అన్న క్యాంటీన్ ప్రారంభించామని, అలాగే నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ పరీక్షలు నిర్వహించామని , ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని, ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చింది. రాష్ట్రంలో అక్క చెల్లెమ్మలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రవేశపెట్టడం ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభివృద్ధి పనులకు సంబంధించి నా దృష్టికి స్థానికంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ అడిగారు. ఈ విషయంపై మున్సిపల్ శాఖ తుడా అధికారులతో చర్చించి ఈ కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టు పోతున్నామని తెలిపారు.

# సుపరి పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు రూరల్ మండలం దిగువ మాసాపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని.. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, రహదారులు నిర్మించామని చెప్పారు. రైతులకు ఉపయోగకరంగా గోకులం షెడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో





సంతోషంగా ఉన్నారన్నారు. సందర్భంగా బంగారెడ్డిపల్లి నుంచి యానాదికాలనీ సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఇంతకుముందు తాళంబేడు క్రాస్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. సాయంత్రం ముత్తుకూరు, ఆనగల్లు, పాలూరు గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గురజాల జీవన్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, సీనియర్ తెదేపా నాయకులు చంద్ర ప్రకాష్, నాయకులు శశిధర్ బాబ, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, మేసక్, జగదీశ్వర్ నాయుడు, రఘు, మంజూష్, ఎంపిటిసిలు, సర్పంచులు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

### వైద్యారోగ్య సేవల రేట్ల వివరాలను
# నోటీసు బోర్డులలో తప్పక పెట్టాలి



**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలక్రష్ణ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలక్రష్ణ నాయక్ జిల్లాలోని వైద్య సంస్థలు పాటించ వలసిన నియమాల గురించి తెలియజేస్తూ ప్రైవేటుఆసుపత్రులు, క్లినిక్స్, ల్యాబ్స్, డయాగ్నోస్టిక్ సెంటర్లు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రజలకు తెలిసే విధంగా సేవల రేట్ల వివరాలను నోటీసు బోర్డులలో తప్పక పెట్టాలని తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం 2002 అపెండిక్స్ రూల్(3) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆసుపత్రి లో క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌ల నందు ఆ సంస్థ వారు అందించే ప్రతి రకమైన సేవకు వసూలు చేసే రేట్ల వివరాలను స్థానిక ఆంగ్ల భాషలలో రోగుల ప్రయోజనం కొరకు రిసెప్షన్ కౌంటర్ నందు కనిపించే విధంగా రేట్లు వివరాలు ప్రదర్శించవలెనని సూచించారు. కనీస సేవల జాబితా ను అనుబంధ సంస్థలకు పంపడం జరిగింది కావున మేనేజ్మెంట్ వారు వెంటనే వసూలుచేస్తే రేట్ల వివరాలను వారం రోజులలోగా demotirupati@gmmail.com ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం కు విధిగా అందజేయాలని కోరారు. వారం లోపు వివరాలను పంపని వారిపై ఆంధ్రప్రదేశ్ అల్లో పతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం 2002 నవంబర్ 9 ప్రకారం తగుచర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకుని చదువుల్లో రాణించాలి

**సినీనటి మంచు లక్ష్మి**

**రాజగోపాలపురంలో టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించిన మంచు లక్ష్మి**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి సందడి చేశారు. పట్టణంలోని రాజగోపాలపురంలో టీచ్ ఫర్ చేంజ్‌ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను మంచు లక్ష్మి ప్రారంభించారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించేందుకు విచ్చేసిన సినీనటి మంచు లక్ష్మికి స్థానిక నాయకులు, విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పూలమాలలు, శాలువలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. మంచు లక్ష్మిని చూసేందుకు భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులు, బంధువులు అధిక సంఖ్యలో తరలివచారు. ముందుగా నాయుడుపేటలోని అమరాగార్డెన్‌లో ఉన్న అమ్మ స్మృతి వనం వద్ద నివాళులర్పించారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో టీచ్‌ఫర్ చేంజ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో 320 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు మంచులక్ష్మి తెలియజేశారు. అమ్మమ్మ ఊరిలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ రూంను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అధునాతన సాంకేతికతతో విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ అన్ని వసతులతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకుని చదువుల్లో ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ సనత్‌కుమార్, ఎంఈఓ బాణాల మునిరత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌రఫీ, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మెడి"కిల్" బాసులు!!

**ఆర్ఎంపీల ఇష్టారాజ్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పల్లె ప్రజలు**

**అధికారులకు తలనొప్పిగా మారిన అర్హతకు మించిన వక్ర వైద్యం**

(మొదటిపేజీ తరువాయి)

ఇలా చేయడంనేరమని తెలిసినప్పటికీ ఏమవుతుందిలే అనే ధీమాతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో గుప్పుమంటున్నాయి. సాధారణంగా గ్రామాల్లో జ్వరం, దగ్గు వస్తే స్థానికంగా ఉండే ఆర్ఎంపీలు, పీఎంపీలను ఆశ్రయిస్తుంటారు. ఇదిలా ఉంటే... పెద్దపంజాణి మండలం లోలి సుమారు పదిమందికి పైగా ఆర్ఎంపిలు క్లినిక్ లు నడుపుతున్నారు. పెద్దపంజాణి మండలంలో ఆర్ఎంపీ వైద్యుల వద్ద ఎంబీబీఎస్ వైద్యుల కన్నా ఎక్కువగా పేషెంట్లు కనిపిస్తుంటారు. ఆర్ఎంపీ వైద్యులు రోగులకు వైద్య సంరక్షణ అందించడం, ప్రాథమిక వైద్యచికిత్సలు చేయడం, అవసరమైన మందులను సూచించడం చేస్తున్నారు. వీరు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడానికి శిక్షణ పొందినవారు, గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలు అందించడంలో ఆర్ఎంపి వైద్యులు కీలక పాత్ర పోషిస్తారు. వీరు పట్టణ ప్రాంతాలలో వైద్య సేవలు అందుబాటులో లేని ప్రదేశాలలో ప్రజలకు వైద్య సహాయాన్ని అందిస్తారు. అయితే, ఆర్ఎంపి వైద్యులు అందించే వైద్య సేవలకు సంబంధించి కొన్ని పరిమితులు ఉన్నాయి. వారు కొన్ని ప్రత్యేక వైద్య కార్యకలాపాలను నిర్వహించడానికి అర్హులు కాదు. లివీరికి ఏది అర్హత? ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి, తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీలు ఆడుకుంటున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. వీరిపై చర్యలు తీసుకోవడంలో వైద్యారోగ్యశాఖ అధికారులు విఫలమయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స చేయడానికి మాత్రమే అర్హులని, అంతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సిన వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేయరాదనే కఠినమైన నిబంధనలు ఉన్నా రోగులకు సెలైన్ ఎక్కిండం లాంటి పనులు చేయడం మండలంలో సర్వసాధారణమైపోయింది. కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే అందించవలసిన ఆర్ఎంపి డాక్టర్లు స్వతహాగా మందుల దుకాణాలు కలిగి వారు చేసిందే వైద్యం... వారు ఇచ్చిందే ఇంజక్షన్ లాగా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు దగ్గు, జ్వరం వస్తే ఇంజెక్షన్ వేసి, రెండు రోజులకు మాత్రలు ఇచ్చి, సెలెన్‌బాటిల్ ఎక్కించి రోగుల నుండి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.తెలిసీ తెలి యని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్న ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకోవడంలో వైద్యారోగ్య శాఖ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు కూడా ఉన్నాయి. లిఎప్పుడో ఒకసారి ఉన్నతాధికారుల తనిఖీలులి వైద్యారోగ్య శాఖ అధికారులు ఎప్పుడో ఒకసారి తనిఖీలు చేసి ఆర్ఎంపీల క్లినిక్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేసి సీజ్ చేసినా కొద్ది రోజుల్లోనే రోజుల్లోనే అవి మళ్లీ కొనసాగడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన క్లినిక్‌లను తెరవాలంటే సరైన అనుమతి పత్రాలు, ఇతర వాటిని సమర్పించాల్సి ఉండగా ఇవేవీ లేకుండానే మళ్లీ యథేచ్ఛగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆర్ఎంపీలు అల్లోపతి వైద్యం చేయరాదు, కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలి. ఏ రోగమైనా ఇంజక్షన్లు ఇవ్వరాదు. ఇదిలావుండగా ఆర్ఎంపీలు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు అని బోర్డులు ఏర్పాటు చేసుకుని మిడిమిడి జ్ఞానంతో మందులు రాస్తూ, ఇంజెక్షన్ చేస్తూ, సెలైన్లు పెడుతూ రోగుల నుంచి అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. క్లినిక్‌ల్లోనే రోగులకు సెలైన్లు పెడుతూ హైడోస్ ఇంజెక్షన్లు, మందులు ఇచ్చి రోగం త్వరగా నయమయ్యేలా చేస్తుండడంతో పేదలు ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే ఆర్ఎంపీల వద్దకే వైద్యం కోసం వెళ్తుండడం గమనార్హం. కొందరు ఇష్టానుసారంగా యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు కూడా తెలుస్తోంది.తాము రాసే ప్రిస్క్రిప్షన్ బయటికి పోతే ఇబ్బంది వస్తుందని తమ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పక్కనే గల మెడికల్ షాపులలోనే మందులు కొనుగోలు చేయాలని రోగులకు సూచిస్తున్నారని కొంతమంది రోగులు వాపోతున్నారు. ఓ వైపు వైద్యం, మరోవైపు మెడికల్‌షాపుల ద్వారా ఆర్ఎంపీలు గ్రామీణ ప్రజలను దోచుకుంటున్నారని విమర్శలు కూడా లేకపోలేదు.ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆర్ఎంపీల అశాస్త్రీయ వైద్యంపై కఠినచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అగ్రిగోల్డ్ భూముల మ్యుటేషన్ చేయండి

- డిఆర్ఓ కే మోహన్ కుమార్



చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ఆస్తులను వెంటనే మ్యుటేషన్ చేయాలని డిఆర్ఓ కే మోహన్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని మంగళ వారం డిఆర్ఓ ఛాంబర్ నందు అగ్రిగోల్డ్స్ భూములకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ వి కోట. ఐరాల, మండలాల్లో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులు, చిత్తూరు, పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అగ్రిగోల్డ్స్ ఆస్తులు, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తి చేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు, తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. గురువారం సాయంత్రంలోగా వ్యవసాయ భూముల మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని తాహసిల్దార్లను ఆదేశించారు. సమావేశంలో తిరుపతి డిఎస్పి రసూల్ సాహెబ్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ప్రతినిధి కే రాంప్రసాద్, డి డి, ఐ అండ్ పి ఆర్ వేలాయుధం, పలమనేర్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వి రమణారెడ్డి , చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహా ప్రసాద్, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, వి. కోట ఎమ్మార్వో, ఉదయ సంతోష్, సెక్షన్ సూపరింటెంట్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన కార్యక్రమం ద్వారా గ్రామ సమస్యలు పరిష్కారం

తొట్టంబేడు, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల బృందమ్మ



ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం సాంబయ్య పాలెం పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఆర్. మునిరాజానాయుడు, రాష్ట్ర కార్యదర్శి చలపతి నాయుడు, క్లస్టర్ రమేష్, కో- కన్వీనర్ వెంకటాచలం, యూనిట్ ఇన్చార్జి లు లెక్కల మురలి నాయుడు మరియు కమల్ కుమార్, మాజీ సర్పంచ్ మునిరత్నం, చిట్టతూరు. బాలాజీ, చింతపట్ల . భాస్కర్ నాయుడు, తొట్టంబేడు భాస్కర్, మణి, విజయ్ కుమార్ నాయుడు, కనపర్తి. చలపతి, శంకర్ నాయుడు, రామ చంద్ర నాయుడు, చంద్ర రెడ్డి, సెల్ నాయకులు చలపతి, గుణయ్య, సుబ్రహ్మణ్యం, పెంచులయ్య, రమాదేవి-మహిళా అధ్యక్షురాలు, సుప్రియ, సర్పంచ్ మాధవి, మల్లీశ్వరమ్మ, సచివాలయం సిబ్బంది, టిడిపి తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో విజయదుంధిబి మోగించిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ( అటానమస్) మే, జూన్ నెలలో నిర్వహించిన ప్రథమ సంవత్సరం బి.టెక్, ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ బి.సి నాగరాజ్ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము, ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డా వి.బి. చిత్ర, ప్రిన్సిపాల్ డా ఎస్.సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా



ఎస్.భాస్కరన్, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి జె. మాధవన్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ ఎం. సోమసుందరంలు కలిసి మంగళవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా బి.సి.ఎన్ విద్య సంస్థల అధినేత బి.సి నాగరాజ్ మాట్లాడుతూ బి.టెక్ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరచినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ విజయానికి కారణమయిన విద్యార్థులను, అధ్యాపకులను బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ బి.సి.నాగరాజ్ , కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ -ఛైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, విభాగాధిపతులు అభినందించారు.



## మ్యాగజైన్ ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన "ఆరా ఆఫ్ ఆర్ట్స్ మ్యాగజైన్" ను వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ప్రిన్సిపాల్ ఆచార్య సుధారాణి మంగళవారం వర్సిటీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో గణనీయమైన చరిత్ర కలిగిన యూనివర్సిటీ ఆర్ట్స్ విభాగ కార్యాలయం ప్రకాశం భవనంలో వుండడం, అలాగే ఆర్ట్స్ కళాశాల పేరు ప్రతిబింబించేలా ఆరా పేరుతో ఈ మ్యాగజైన్ తీసుకుని రావడం హర్షనీయమన్నారు. ఆరా అనే పదానికి ప్రకాశించు అనే అర్థం వస్తుందని అన్నారు. మ్యాగజైన్లో విద్యార్థుల కవితలు, వ్యాసాలు, వివిధ శాఖల పురోభివృద్ధి, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో సాధించిన విజయాలు వంటి వాటితో ప్రకాశిస్తుందని, ఇది దాదాపు 200 పైచిలుకు పుటలు కలిగిన డాక్యుమెంటరీ వంటి పుస్తకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భాస్కర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు ఆచార్య సుమకిరణ్, వార్డెన్ ఆచార్య ప్రయాగ, ఆచార్య రాజేశ్వరమ్మ, ఆచార్య అమీనుల్లా, డాక్టర్ ఓబులేసు, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కారేటి గంగమ్మ ఆలయంలో గేరిగ ఊరేగింపు

కార్వేటి నగరం మేజర్‌న్యూస్: మండలంలోని టీ కే యం పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజులు కండిక గ్రామం సమీపంలో వెలసిన కారేటి గంగమ్మ ఆలయంలో మంగళవారం తిరునాళ్ల పురస్కరించుకుని ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పేట నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే నెలవల

నాయుడుపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కూట మి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. మండల పరిధిలోని వేముగుంటపాలెం, అన్న మేడు, మర్లపల్లి, కాపులూరు, కూచివాడ, చిలమత్తూరు గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యంలు పాల్గొ న్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని కరపత్రాలను ప్రజలకు అందించి "చంద్రబాబు సూపర్ సిక్స్" పథకాలను తెలియజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే విధంగా



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని పేర్కొ న్నారు. ప్రజా సమస్యలతో పాటు నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించా మని, పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నామన్నారు. సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే సాయంత్రం కాపులూరు గ్రామంలో ఎమ్మెల్యేకి కాపులూరు చక్రపాణి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి,గజాపూల మాలతో స్వాగతం పలికారు. అనంతరం కాపులూరు గ్రామానికి సీసీ రోడ్లు 15,లక్షలు మంజూరు చేశామన్నారు. అనంతరం ఇంకా మిగిలి ఉన్న సిసి రోడ్లు,డ్రైనేజీలు, అంగన్వాడి స్కూలు ఏర్పాటుకు నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి అశోక రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీరాం ప్రసాద్, విశ్వనాథరెడ్డి,రామ్మోహన్ రెడ్డి, బాబు రెడ్డి,చెంచయ్య,బుజ్జి రెడ్డి, ధారా అంకయ్య,రవి వర్మ, అన్నామేడు సర్పంచి మళ్లీ, అన్నమేడు నీటి సంఘం అధ్యక్షులు బత్తిన వెంకటేశ్వర్లు,మర్లపల్లి నీటి సంఘం అధ్యక్షులు ప్రసాద్,మాజీ సర్పంచ్ దుప్పల విజయమ్మ, మర్లపల్లి చంద్రశేఖర్,మళ్ళీ,టీడీపి మండల పార్టీ కార్యకర్తలు,బూత్ కన్వీనర్లు ఇన్చార్జీలు,క్లస్టర్ ఇంచార్జీలు,పలు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఘాట్ రోడ్ బస్సుల ప్రత్యేక తనిఖీ కార్యక్రమం ప్రారంభం

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక సర్వీసుల నిర్వహ ణలో భాగంగా తిరుపతి-తిరుమల మధ్య నడిచే ఘాట్ రోడ్ బస్సులకు సంబంధించి విస్తృత స్థాయి తనిఖీ , శిక్షణా కార్యక్రమం





మంగళవారం స్థానిక రీజనల్ మేనేజర్ కార్యాలయపు సమావేశ మందిరం నందు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ బస్సు తయారీ మరియు విడిభాగాల సంస్థలు అశోక్ లేలాండ్,రానే, జెడ్/ఈఎంఆర్, వాబ్కో లూకాస్ టీవీఎస్,అమర్ రాజా బ్యాటరీస్ తదితర సంస్థల సాంకేతిక నిపుణులు భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.జగదీష్ మార్గదర్శకత్వంలో,కేంద్ర కార్యా లయ ఇంజనీరింగ్ విభాగ అధిపతి చంగల్ రెడ్డి ఆదేశాల మేరకు,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజి సమన్వయం చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు,వివిధ సంస్థల నిపుణులు హాజరై బస్సుల నిర్వహణ, మరమ్మతులు, అత్యవసర పరిణామాలపై సాంకేతిక సలహాలు అందించారు. అశోక్ లేలాండ్ నుండి రీజినల్ సేల్స్ మేనేజర్ సూర్యనారాయణ బోని, సర్వీస్ ఇంజనీర్ వడివేలు,రానే పవర్ స్టీరింగ్ నుండి అర్జున్, నాగరాజు,లూకాస్ టీవీఎస్ నుండి శ్రీనివాసులు, జెడ్ /ఈఎంఆర్ నుండి కన్నదాసన్,వాబ్కో నుండి సుమన్, అమర్ రాజా బ్యాటరీస్ నుండి మధు తదితరులు హాజరయ్యారు.

## మామిడి రైతులకు చంద్రబాబు అండగా నిలిచారు



- తెలుగుదేశం నేత వి జయచంద్ర నాయుడు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: చిత్తూరు ఉమ్మడి జిల్లా మామిడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిందని శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు కిలో 4 రూపాయలు చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నారని.150 కోట్లు రైతులు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుంది తెలియజేశారు, రైతు బాంధవుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మామిడి రైతులు పక్షాన నిలబడిన రైతులకు లబ్ధి చేకూరుస్తున్నారని తెలియజేశారు. తమ కూటమి ప్రభుత్వం మామిడి రైతులు నష్టపోకుండా వారికి నగదు చెల్లిస్తుందని హర్షంవ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం తమని ఆదుకున్నందుకు మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు, ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకి, వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ దిశానిర్దేశం

వాకాడు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో పంచాయతీ కార్యదర్శు లకు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర ఏ2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి పి 4 మోడల్ - ప్రభుత్వ ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ 10% తెలుగు ప్రవాసులు, అధిక సంపన్నుల వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూచనల మేరకు వాకాడు మండలంలో 1979 మంది కడు నిరుపేదలను గుర్తించడం జరిగిందని దానిలో 1548 మందిని దత్తత కార్యక్రమం తీసుకోవాలని టార్గెట్ ఇచ్చారు అని తెలిపారు. కావునా పంచాయతీ కార్యదర్శులు దీన్ని ఒక లక్ష్యంగా పెట్టుకుని మండల పరిధిలో ఉండేటటువంటి ఉన్నత కుటుంబాలు, ఎన్నారైలు, భూస్వాములని గుర్తించి ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ మహత్తర కార్యక్రమం గురించి వివరించి ముఖ్యమంత్రి కాంక్షించిన పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్టాలని మండలాన్ని జిల్లా పరిధిలోని ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాకాడు మండలం తహసిల్దార్ ఎస్.రామయ్య, ఎం.ఈ.ఓ నజీమ్ అలీ, ఏ.పీ.ఓ విజయ పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైదుకూరు ఇంచార్జ్ రెడ్డివారి గురవారెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ వారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 13 నెలలు కాలం పూర్తయిన సందర్భంగా అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. ప్రతిపక్షంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉన్నటువంటి పార్టీ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ పథకాలని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన మరుక్షణం పెన్షన్లు కొరకు నాలుగు వేల కోట్లు రూపాయలు ఒ అందజేసి ఈ సంవత్సరం కాలంలో 33 వేల కోట్ల రూపాయలు 65 లక్షలా మందికి అందజేసినటు అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రైతు మాజీ ఉపాధ్యక్షులు డి నాగేశ్వరరావు. బీసీ సెల్ అధ్యక్షులు దొర్రై రాజ్ రెడ్డి. పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సి రాఘవులు యాదవ్. మండల పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీ మాస్టర్ గా అవతార మెత్తిన ఎమ్మెల్యే



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ టీ మాస్టర్ గా అవతారం మెత్తారు. మంగళవారం వెదురుకుప్పం మండలం పచ్చికాపలం లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓ టీ కొట్టుకు వచ్చి ఎమ్మెల్యే టీ వేసి పలువురిని ఆశ్చర్యపరిచారు. ఎమ్మెల్యే టీ వేయడంతో పలువురు చూస్తూ ఉండిపోయారు

## శుక వాహనంపై సుబ్రహ్మణ్యస్వామి వైభవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృతిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం స్వామివారు శుక వాహనంపై దర్శనమిచ్చారు. ఇద్దరు దేవేరులతో కలిసి సకల ఆభరణాలు, పూమాలికలతో దివ్యాలంకృతులైన స్వామి, అమ్మవార్లు చిలుక వాహనంపై అధిరోహించారు. చతుర్మాడా వీధుల్లో విహరించిన దర్శించుకుని భక్తులు పరవశించారు. కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## సినీ నటిని కలిసిన కెవి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగు ఇండస్ట్రీ ప్రముఖ సినీ నటి మంచు లక్ష్మిని మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం ఉపాధ్యక్షులు కెవి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ద్వార ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను వారు ప్రారంభానికి విచ్చేసిన మంచు లక్ష్మిని వారు శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు వారితో చర్చించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట పరిధిలోని 14, 15, వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కొత్తపేట ఇన్చార్జ్ అప్పు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కారప త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ముగం, మహేంద్ర, హరినాథ్ గౌడ్, సతీరాజ్, సుకుమార్, అంజి, రియాజ్, ఇమ్రాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బైక్ ర్యాలీ



**తిరుపతి, క్రైమ్, మేజర్‌న్యూస్:** జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా భారీ విజయం అందుకోవాలని జనసేన శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం మహాత్మజ్యోతిరావు పూలే సర్కిల్ నుంచి గ్రూప్ థియేటర్స్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సూచనతో నగర పార్టీ అధ్యక్షులు రాజా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సిఎంగా ఉంటూ నటించిన తొలి చిత్రం హరిహర వీరమల్లు సినిమా బ్లాక్ బాస్టర్ గా నిలుస్తుందని జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తెలిపారు. ప్యాన్స్ తో పాటు అన్ని వర్గాల ప్రజలు పవన్ సినిమా రిలీజ్ కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. సినిమా విడుదలకు ముందే విజయం సాధించిందని తాము భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొందరు పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేస్తున్నారని వారు ఖచ్చితంగా నిరాశక చెందక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జీవనకోన సుధా, బాబ్జీ, బాలసుబ్రమణ్యం అయ్యంగార్, రాజేష్ ఆచ్చారి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, పూసా మాధవరావు, ఆముదాల వెంకటేష్, పగడాల మురళీ, జీవన్, రమణ, మునస్వామి, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, నరసింహాచ్చారి, వరికుంట్ల నారాయణ, నరేంద్ర, దూది శివ, తిరుత్తణి వేణుగోపాల్, ఆదం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరు రోడ్లపై హల్చల్ చేస్తే చర్యలు తప్పవు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ప్రజలకు ఇబ్బందులు కల్గించే విధంగా రోడ్డు పై భర్తడేపార్టీలు చేసుకుని టపాసులు కాల్చడం లాంటివి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పుత్తూరు ఎస్ ఐ ఓబయ్య అన్నారు. మంగళవారం పుత్తూరు పట్టణంలో కొందరు యువకులను ఆధ్వర్యంలో పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మీద పార్టీ చేసుకున్న వారి వివరాలు సైబర్ క్రైం పోలీసు సిబ్బంది సేకరిస్తారు... సైబర్ క్రైం పోలీసు సిబ్బంది చట్టరీత్యా నేరాలకు పాల్పడితే ఆ వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగినది. పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని స్థానిక పోలీసు వారు రోడ్డు మీద పార్టీ చేసుకున్న వారికి మొదటి తప్పిదంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.మీ పిల్లలు వల్లన రోడ్డు మీద వెళ్ళుతున్న వాహనచోదకులు, ప్రజలు తీవ్రమైన అంతరాయం కల్గుతుందని గమనించాలి. మీ పిల్లలు ఉదయం నుండి రాత్రి వరకు ఏం చేస్తున్నారో... ఎక్కడకు వెళ్ళుతున్నారో గమనించవలసినదిగా తెలిపారు.

## జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని పచ్చికాపలంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, రాష్ట్ర సాంస్కృతి విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, టిడిపి నాయకులు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, కామసాని దామోదర్ రెడ్డి, చంద్రబాబు రెడ్డి, ఇనాం కొత్తూర్ సర్పంచ్ మోహన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమలలో ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



**గూడూరు మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమల విభాగం ఆధ్వర్యంలో గూడూరు డివిజన్ స్థాయి ఎల్‌సిజి కమిటీ (రసాయన ప్రమాదాలు– అత్యవసర ప్రణాళిక, సంసిద్ధత, ప్రతిస్పందన సమూహం) సమావేశం నిర్వహించారు. మంగళవారం సబ్ కలెక్టర్, ఎల్ సీ జీ చైర్మన్ రాఘవేంద్ర మీనా అధ్యక్షతన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో రసాయనిక ప్రమాదాల సమయాలలో కార్మికులు, ప్రజల భద్రత, ఆరోగ్యం గురించి తీసుకోవలసిన భద్రతా చర్యలను గురించి చర్చించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఎల్ సీ జీ మెంబర్ కన్వీనర్ ఎన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల ద్వారారసాయన ప్రమాదాలను ఎదుర్కోవటానికి, రసాయన ప్రమాదాల ప్రణాళిక, సంసిద్ధత తగ్గించడంలో ప్రయత్నాలను సమన్వయం చేయడానికి స్థానిక సంక్షోభ సమూహం (ఎల్‌సిజి) పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. ఈ సమావేశం లోలో గూడూరు అగ్ని మాపక శాఖ అధికారి డివి రమణయ్య, ఎంపీడీఓ మధుసూదన్ రావు, వైద్య సిబ్బంది డాక్టర్ రోహిత్ రెడ్డి, డాక్టర్ రేష్మ, జ్యోతి, కలర్ ఫైన్ ప్రతినిధులు డివి సింగ్, జయశ్రీ, సునీల్ రెడ్డి ,లోకేష్, విజయ్ కుమార్, ఎల్ సీ జీ సభ్యులు ఉదతా శరత్ యాదవ్, సూర్య ప్రతాప్ రాయల్, జానా సుధీర్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం పార్కులో జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ని యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోరేపల్లి రామచంద్రయ్య , ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ.... పలమనేరు మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులను కిందిస్థాయి అధికారులు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ్యం కార్మికుల సిబ్బంది లేకపోవడంతో పనిభారం ఎక్కువై ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని తెలిపారు. సమావేశంలో పలమనేరు ఏఐటీయూసీ నాయకులు సి..చెన్నకేశవులు, బుర్ర మంజునాథ బాబు, రామ్మూర్తి,రమేష్ తో పాటు యూనియన్ నాయకులు చిన్నబ్బా, చంద్రయ్య, కే బాబు, జి. నాగరాజు సి.శ్రీనివాసులు,కే. సురేష్, కే సుబ్రహ్మణ్యం,మహేష్ విజయమ్మ, అరుణ, గంగమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 650 గ్రాముల గంజాయి స్వాధీనం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల మేరకు తిరుపతి రూరల్ మండలం ఇందిరమ్మ ఇండ్లలో నందు బ్లాక్ నెంబర్ 68లో సతీష్ అనే వ్యక్తి 650 గ్రాముల గంజాయి కలిగి ఉండటంతో, తిరుపతి రూరల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు అతన్ని అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎక్సైజ్ సీఐ నరస నాయుడు, ఈఎస్టిఎఫ్ సి ఐ శ్యాం ప్రసాద్, ఈ యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఢీకొట్టలేక మిథున్ రెడ్డి పై తప్పుడు కేసు



**వి.కోట, మేజర్‌న్యూస్:** పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఢీకొట్టలేక చంద్రబాబు లిక్కర్ కేసులో రాజంపేట యం.పి మిథున్ రెడ్డిని ఇరికించారని, ఇలాంటి తాటాకు చెప్పులకు భయపడే ప్రసక్తే లేదని వి.కోట మండల అధ్యక్షుడు యువరాజు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి.యన్ లక్ష్మమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.వి.కోట పట్టణం లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత టిడిపి పాలనలో రాష్ట్రం లో 4,380 లిక్కర్ షాపులు ప్రైవేట్ వారు నిర్వహించారని చెప్పారు. ఇందులో 40 వేలు బెల్ట్ షాపులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సలహాదారుడు గోస్,వైస్ యం.పి.పి తమీమ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, గోపిరెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చంద్రారెడ్డి,టైలర్ రామకృష్ణ, అమర్నాథ్, మండల యూత్ ప్రెసిడెంట్ పవన్ కుమార్,కుమార్ రాజా, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ శివ కుమార్,యం.పి.టీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, యన్.వి.జి టీం సభ్యులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రి మందలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రిమంద గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఒక సంవత్సర కాలంలో టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, బత్తల గిరినాయుడు, బాబునాయుడు, సుధాకర్ రెడ్డి, రవి నాయుడు, యూనిట్ సుబ్రహ్మణ్యం యూనిట్ క్రిష్టప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, గిరిప్రసాద్ రెడ్డి, వి కేశవులు, తులసీరామ్, వరదయ్య, సి బతయ్య, టి శేఖర్, వెంకటయ్య, భాస్కర్, ప్రుధ్వీ రాజు, జాఫర్, లింగయ్య, పాండు, గంగురాజ్ , డాక్టర్ మునెయ్య, హంస, కృష్ణవేణి, గణేష్ నాయుడు, మురళి, చలపతి నాయుడు, మనోహర్ నాయుడు, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, బాలాజీ, రాజగోపాల్, మునేశ్వర్, సత్యం, ఉమా శంకర్, జి సుబ్బు యాదవ్, సుధాకర్ నాయుడు, దినకర్ నాయుడు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మర్రిమంద పంచాయతీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాళ్ళబూదుగూరు పిహెచ్‌సిలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

**శాంతిపురం మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం లో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోని 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో టాటా సంస్థ ద్వారా డిజిటల్ నెర్వ్ సెంటర్ లతో అనుసంధాన్ని ప్రారంభించారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ల పనితీరు ను పరిశీలించడానికి రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఇప్పటివరకు జరిగినటు వంటి కార్యకలాపాలను డాష్ బోర్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం వచ్చే వారి వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని తెలుసుకుని అందులో తలెత్తిన కొన్ని సమస్యలను సంబంధిత వారికి తెలియజేసి సమస్యల పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శివ శంకరయ్య, వీఆర్వో ప్రకాష్, టిడిపి నాయకులు ఆర్ ఎస్ మని, బసవరాజు, మురళీ, కుమార్, ఏం ఆర్ నారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలలో టీటీడీ ఆహార నాణ్యత పరీక్ష పరిశోధనశాల ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆహార నాణ్యత పరీక్ష పరిశోధనశాలను మంగళవారం టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ శ్యామలరావుతో కలిసి ప్రారంభించారు. టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ గతంలో స్వామివారి ప్రసాదాలు, నెయ్యి



లాంటి వస్తువుల నాణ్యతను పరీక్షించేందుకు ఇతర రాష్ట్రాలకు నమూనాలు పంపాల్సి వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు తిరుమలలోనే అత్యాధునిక పరికరాలతో నేరుగా పరీక్షలు నిర్వహించగలిగే విధంగా ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. టీటీడీ ఈఓ శ్యామలరావు మాట్లాడుతూ ఇప్పటివరకు తిరుమలలో నెయ్యి నాణ్యతను పరీక్షించే వసతి లేదని, ఇప్పుడు తొలిసారి నెయ్యిలో కల్తీ శాతం, నాణ్యత శాతాన్ని తక్షణమే విశ్లేషించే సామర్థ్యంతో కూడిన వంటి పరికరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.75లక్షలు విలువైన ఈ పరికరాలను గుజరాత్ లోని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు విరాళంగా అందజేసిందని చెప్పారు.ల్యాబ్ సిబ్బంది, పోటు కార్మికులు మైసూర్‌లోని ప్రత్యేక శిక్షణ పొందారని, ఇకపై స్వామివారి ప్రసాదాల నాణ్యతను ఇదే ల్యాబ్‌లో పరిశీలించి వెంటనే ఫలితాలు అందించేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, సిఈ సత్య నారాయణ, డిప్యూటీ ఈవోలు భాస్కర్, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్నమయ్య భవన్‌లో టీటీడీ బోర్డ్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు (లాంజ్‌లు) ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని నిర్ణయం. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతవరణం పెంపొందించేందుకు నిర్ణయం.తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్, డీపీఆర్ రూపొందించాలని నిర్ణయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు, వివిధ దేశాల్లో ఉన్న శ్రీవారి ఆలయాల నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై టీటీడీ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సదరు కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయం.శ్రీవారిసేవను మరింత విస్తృత పరిచి భక్తులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు 4 కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి భక్తులు సైబర్ మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం.తిరుమలలోని కళ్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు మరింత మెరుగైన సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్యం, భద్రతను పెంపొందించేందుకు నిపుణులను సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం.తిరుమలలో పరిపాలన సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒకచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదం. అదేవిధంగా తిరుమలలో పాత బడిన హెచ్వీడీసీలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్ హౌస్, అన్నపూర్ణ క్యాంటీన్, కళ్యాణి సత్రాలను ఐఐటీ నిపుణుల



సూచన మేరకు తొలగించాలని నిర్ణయం. పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిచాలని నిర్ణయం. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 320 ఆలయాలకు రూ.79.82 లక్షలతో మైక్ సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయం. ఒక్కొక్క మైక్‌సెట్ ఖర్చు రూ.25వేలు. వేద పరిరక్షణలో భాగంగా నిరుద్యోగులైన వేద పారాయణదారులకు దేవదాయశాఖ ద్వారా నిరుద్యోగ భృతిని చెల్లించేందుకు రూ.2.16కోట్ల టీటీడీ నిధులు మంజూరుకు ఆమోదం.రాష్ట్ర దేవాదాయశాఖ సూచనల మేరకు శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు, భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు మూడు కేటగిరీలుగా విభజన. మూడు కేటగిరీల్లో రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20లక్షలుగా నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటి వరకు ఒకే కేటగిరీ కింద రూ.10లక్షలు చెల్లించే విధానంలో మార్పు.ఏపీ హైకోర్టు తీర్పు మేరకు టీటీడీలో కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పని చేస్తున్న 142 మందిని క్రమబద్ధీకరించేందుకు ఆమోదిస్తూ ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయం. ఈ సమావేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం పాల్గొన్నారు.




# ఉపాధిలో అవినీతి సిబ్బంది

## ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు, ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు

### సామాజిక బహిరంగ సభలో ఏపీడి వెల్లడి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడే అధికారులు సిబ్బందిపై చర్యలు తప్పవని ఏపీ డి సరిత




అన్నారు. శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయం హవరంలో మంగళవారం సామాజిక బహిరంగ సభ నిర్వహించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వివిధ పనుల నిర్వహణ నిమిత్తం రూ.9కోట్లు వ్యయం చేశారు. ఈ పనుల్లో జరిగిన ఆకుతోకలపై సామాజికటానికి బృందం గత వారం రోజులుగా మండలంలోని అన్ని పంచాయతీల్లో పర్యటించి నిజాలు నిగ్గు తేల్చింది. ఉపాధి పనుల్లో రూ.2.73 లక్షల అవినీతి జరిగినట్లు తనిఖీల్లో బయటపడినట్లు ఎపిడి ముందు తెలిపారు. దీనిపై స్పందించిన ఏపిడి సరిత టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు సోమశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు మౌనిక చంద్రమ్మ నవీన్ లను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు నుంచి సొమ్ము రికవరీ, అపరాధ రుసుములను వసూలు చేయవలసిందిగా ఏపీఓ దినేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్, విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ రాజు, ఎస్సార్పీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

# ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## గొడ్డళ్లు, రంపాలు, వంట సామగ్రి స్వాధీనం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఖాజీపేట అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.వారి నుంచి పిడిలేని మూడు గొడ్డళ్లు,మూడు రంపాలు, వంట సామగ్రితో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ ఎం.మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం పొద్దుటూరు రేంజ్‌లోని ఖాజీపేట సెక్షన్ మీదుగా కన్నెలవాగు చేరుకున్నారు. అక్కడ ఒక



కారులో నుంచి కొంతమంది వ్యక్తులు దిగుతుండగా, వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు చుట్టు ముట్టే సమయంలో వారు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి ముగ్గురుని పట్టుకున్నారు. వారిని తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వారి కారులో పిడిలేని మూడు గొడ్డళ్లు, మూడు రంపాలు, మూడు బ్యాగులు, వంట చేసుకునే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్: 9346318232 | ఫోన్ నెంబర్: 6301107116 |

## కొనసాగుతున్న పురపాలక కార్మికుల సమ్మె

**గూడూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఏడాది దాటి పోతున్నా నిర్లక్ష్యం వహిస్తుండడంపై రాష్ట్ర జిల్లా కమిటీ లో ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె మంగళవారానికి 10వ రోజుకు చేరుకొంది. ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఓ. నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలి, పై డిమాండ్లు అమలు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని, వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని డిమాండ్ చేశారు. సమ్మె జరుగుతున్న శిబిరం వద్దకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ సి.ఐ.టి.యు అనుబంధం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఏ.మనోజ్ కుమార్ కార్యదర్శి యన్.శివకుమార్ నాయకులు చేరుకొని తమ పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జోగి.శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య,భూలోకం మురళి,నల్లిపాక వెంకటరమణ, జి.మని,పద్మమ్మ,నారాయణమ్మ, వరలక్ష్మి, మేరీ, యస్.డి.నయీం, కామేశ్వరరావు,అడపాల ప్రసాద్ ఎంబేటి చంద్రయ్య,గుర్రం రమణయ్య,ఎస్కె.జిలాని బాషా, గండికోట మధు,బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు రోటరీ ఆధ్వర్యంలో సాయం




**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందచేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత శ్రీకంటి రామ్మోహనరావు దాతృత్వంతో వివిధ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు స్కూల్ ఫీజు, బుక్స్ కోసం 1.లక్ష 49.వేల రూపాయలను విద్యార్థుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీకంటి రామ్మోహనరావు దాతృత్వంతో ప్రతి సంవత్సరం పేద విద్యార్థుల ఫీజులు మరియు బుక్స్ కోసం 1.లక్ష 49.వేల రూపాయలను అందజేయడం అభినందనీయమన్నారు. క్లబ్బు ద్వారా నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి కందాటి రాఘవరెడ్డి, రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, కె సనత్ కుమార్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, పి హరినాద్ రెడ్డి, ఐ లక్ష్మీనారాయణ, వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు సినిమా విజయం సాధించాలి

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు ఘన విజయం సాధించాలన పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ పోస్టర్ ఆవిష్కరించారు. హరిహర వీరమల్లు సినిమాను పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు, కార్యకర్తలు,ప్రేక్షకులు, మెగా అభిమానులు ప్రతి ఒక్కరు దిగ్విజయం చేయాలని కోరుకుంటున్నారు. గూడూరు పట్టణంలోని తమ్మిశెట్టిగుంట వద్ద ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాగార్జున నాయకులు వంశీకృష్ణ ,సాయికిరణ్,శశి,సుభాన్, మనోజ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖాతాదారులకు తపాల మెరుగైన సేవలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఐటి టు పాయింట్ ఓ రోల్ అవుట్‌లో భాగంగా గూడూరు డివిజన్ మైగ్రేట్ అవడం జరిగిందని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా తపాలా శాఖ ముందుకెళుతుందని గూడూరు డివిజన్ సూపరిడెంట్ ఎల్వి మురళీ కుమార్ తెలిపారు. మంగళవారం గూడూరులోని ప్రధాన తపాలా కార్యాలయంలో దీన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ మణిగంధన్, పోస్టుమాస్టర్ షేక్ నిజాముద్దీన్, ఐపి సుధీర్ బాబు, కిరణ్ కుమార్ నాయక్, సురేష్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే గేటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు .. గేటు పరిశీలించిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట మేజర్‌న్య న్యూస్:** పట్టణం లోని రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం తయారు చేసిన తరువాత కొన్ని అను వాయ కారణాల తో నిర్మాణ పనులు ఆగి పోవడం తో అండర్ బిడ్జి నిర్మాణం కోసం తీసుకు వచ్చిన సిమెంట్ ఆర్చులు కారణముగా ఇక్కడ ట్రాఫిక్ సమస్య నిత్య కృత్యంగా మారింది, ఈ సమస్య పరిష్కారం కోసం.సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యేడాక్టర్ నెలవల విజయశ్రీ, ప్రజల ట్రాఫిక్ సమస్యల పై రైల్వే అధికారులతో మాట్లాడి ఎట్టకేలకు రోడ్డుకు అడ్డుగా ఉన్న సిమెంట్ ఆర్చులను ప్రక్కకు జరపడానికి పనులు ప్రారంభించారు ,ఈ పనులను ఎమ్మెల్యే, మంగళవారం టీడీపీ నేతల తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ రైల్వే గేటు వద్ద ఎన్నో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం అందరి సహకారం తో సిమెంట్ ఆర్చులకు పక్కకు జరిపే పనులు మొదలు పెట్టినట్లు అదే విధంగా బ్రిటిష నాటి కాళంగి బ్రిడ్జ్ నిర్మాణం కు కూడా సీఎం సుము ఖత వ్యక్తం చేసినట్లు తెలియజేసారు, ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ,కార్యదర్శి ఎ.జి. కిషోర్ , దంతాల రవి ,అలవల శ్రీనివాసులు,కొండల్ రావు పాల్గొన్నారు.





## జాతీయ జెండా ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్ఎస్ బి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో నేడు జాతీయ జెండా స్వీకరణ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండాను చేత పట్టుకొని జాతీయ జెండా రూపకల్ప పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియజేశారు. పాఠశాల విద్యార్థినీలు మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన భారత జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకుంటాము, హృదయ పూర్వకంగా వందనం, గౌరవం గౌరవం అర్పిస్తాము. భారతీయ సంస్కృతులు సంప్రదాయాలను మన కొత్త తరాలకు నడిపిస్తాము అని తెలిపారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యా హ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహు కాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆన్లైన్ కోర్సులను తక్షణమే రద్దు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పీజీ విద్యార్థులపై అధికారులు బలవంతంగా అమలు చేస్తున్న స్వయం ఆన్లైన్ కోర్సులను తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వందలాదిమంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడించారు. వీసీ చాంబర్ లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పరిపాలన భవనం ఎదుట మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అధికారుల మొండివైఖరి విడనాడి తక్షణం ఆ కోర్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం వీసీ అప్పారావు ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్, ఎస్ఎఫ్ యూనివర్సిటీల కోకన్వీనర్ అశోక్, వినోద్, తేజ, నరసన్న, గీతాంజలి, తిరుమలేష్, భాను, చక్రి, వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరికి ఘన సన్మానం

**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం మండలం సింగల్ విండో చైర్మన్‌గా నూతనం గా ఎన్నికైన చేకూరి జనార్ధన్ చౌదరి సోమవారం పుల్లమ నాయుడు కండ్రిగ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పుష్పగుచ్ఛాలను అందించి దుస్సాల వాళ్లతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతను చేసిన సేవా కార్యక్రమాలలో మంచి గుర్తింపు వచ్చి రాజకీయ రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ మండల సింగల్ విండో చైర్మన్ గా నియమితులు కావడం గర్వంగా ఉందన్నారు. ఆయన మరెన్నో పదవులను అధిరోహించాలని శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని మనస్పూర్తిగా ప్రార్థించినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మురళి నాయుడు, రెడ్డప్ప నాయుడు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వచ్ఛత విజయోత్సవ సభలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ లో అవార్డు సాధించడం పట్ల మంగళవారం సాయంత్రం 4 గంటలకు కచ్చపి ఆడిటోరియం నందు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన స్వచ్ఛత విజయోత్సవ సభలో పాల్గొన్నారు రాష్ట్ర రెవెన్యూ శాఖ తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## మంత్రిని సత్కరించిన మహిళ నాయకురాలు సుధా



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పర్యటన విచ్చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్వాగతం పలికిన రేణిగుంట టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు. పట్టణంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నా ఆయన కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి తెలుగు మహిళ నాయకురాలు సుధా పాల్గొన్నారు.

## తిరుమల యాత్రికులకు అన్నదాన వితరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం తుంకూరు నుండి తిరుమలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు పలమనేరు సామాజిక సేవా కార్యకర్త నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ మధుమోహన్‌రావు అన్నదాన వితరణ చేశారు. మధుమోహన్‌రావు మాట్లాడుతూ సామాజిక సేవపట్ల తనకున్న అభిలాషను ఈ విధంగా స్వామి భక్తులకు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు. యాత్రికులు మాట్లాడుతూ ఎంతో దూరం నుండి పాదయాత్రగా వస్తున్న మమ్ములను గుర్తించి మాకు భోజన సదుపాయాన్ని కల్పించిన మధుమోహన్ రావు నూరేళు చల్లగా ఉండాలని దీవించారు.

## ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన ఏపీసీసీ అధికార ప్రతినిధి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** విద్యార్థుల మౌలిక అవసరాలపై ప్రభుత్వాన్ని కోరిన కాంగ్రెస్ నేతలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, పలమనేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ బి.వి.ఎం. శివశంకర్ మంగళవారం పలమనేరు ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులతో సన్నిహితంగా మమేకమై వారి పరిస్థితులను తెలుసుకున్నారు. హాస్టల్‌లో పలు వసతులు మెరుగ్గా ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్‌కు కీలకమైన కొన్ని మౌలిక వసతులపై లోపాలు కనిపించాయని ఆయన తెలిపారు. విద్యార్థుల పాఠశాల చదువులకు అనుకూలంగా డిజిటల్ బోర్డు, చల్లని వాతావరణంలో వేడి నీటికి సోలార్ సిస్టమ్ మానసికాభివృద్ధి కోసం జనరల్ నాలెడ్జ్ లైబ్రరీ వంటి సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అవసరాలపై ప్రభుత్వాన్ని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కూడా నిఖార్సైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాజకీయ కోణంలో కాకుండా విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన చర్యగా పరిగణించాలని ప్రజలంతా సమస్యను సమస్యగానే చూసి సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పి. రహీమ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నేత ఎస్.ముబారక్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు పి.ఎన్.నిజాముద్దీన్, శహర్, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుల అపూర్వ కలయిక



**శాంతిపురం మేజర్‌న్యూస్:** చిన్ననాడు కలసి చదువుకుని పదవతరగతి తరువాత విడిపోయి సుమారు 30సంవత్సరాల తరు వాత అందరూ ఒక చోట కలసిన చిన్ననాటి మిత్రుల అపూర్వ కలయిక మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే 1995-96 విద్యాసంవత్సరంలో శాంతిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు పరీక్షల అనంతరం పలువురు ఉన్నత విద్యకు,మరికొంత మంది విద్య మానేసినవారు,మరికొంతమంది ఇతర వృత్తులలో స్థిరపడి ఒకరికొకరు దూరమయ్యారు.సుమారు 30 సంవత్సరాల తరువాత మంగళవారం మండల పరిధిలోని వరదేపల్లె వద్దనున్న ఇరుగులమ్మ దేవాలయం వద్ద సమావేశం అయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలు,బాల్యంలో చేసిన చిలిపి చేష్టలు నెమరువేసుకున్నారు. తమతో పాటు విద్యనభ్యసించి మృతి చెందిన మిత్రుల కుటుంబాలకు బాసటగా నిలవాలని తీర్మానించుకున్నారు. అలాగే తమ మిత్ర బృందం తరపున పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి సన్నాహకాలు చేస్తున్నట్టు తెలిపారు.

## పెద్దిరెడ్డిని కలిసిన కన్వీనర్ హరనాథ్ రెడ్డి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డిని మంగళవారం తిరుపతిలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు తమ్మి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో జరుగుతున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.



## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే నెలవల

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్య మనిరాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఓజిలి మండలంలోని అత్తివరం గ్రామంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి అధ్వర్యంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి పాల్గొన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్‌రెడ్డి, గ్రామ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఇండాస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్, అంగన్‌వాడీ ప్రహరీ నిర్మాణంతో పాటు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయశ్రీకి గ్రామస్తులు పూలమాలలతో కర్పూర హారతులతో భాజా భజంత్రిలతో పూలవర్షం కురిపిస్తే ఘన స్వాగతం పలికారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతోపాటు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికలముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవచేస్తుందన్నారు.



**ఒక్క చాన్సతో రాష్ట్రాన్ని నాశనం జగన్ మోహన్ రెడ్డి: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...** ఒక్క చాన్స్.. ఒక్క చాన్స్.. అన్న జగన్ మాయలో పడి వైసీపీని గెలిపించినందుకు 5 కోట్ల మంది ప్రజానీకం పెనుమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఒక్క చాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రాన్ని అథఃపాతాళానికి తొక్కేశాడని, ఒక్కచాన్స అంటూ ప్రజలకు మాయ మాటాలు చెప్పి గద్దెనెక్కిన గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేశాడని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి గంగ ప్రసాద్, ముస్లీం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్‌బాషా, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, మండల ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ముసులురూ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయ లక్ష్మి, తహసీల్దార్ పద్మావతి, పెళ్ళకూరు తెదేపా మండల అధ్యక్షులు చెంచు కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎద్దల ధనుంజయ రెడ్డి, డాక్టర్ దార అంకయ్య, మల్లికార్జున్ రెడ్డి, ఫ్రాంక్లిన్, కొండూరు ఈశ్వర్‌రాజు, పురుషోత్తం రాజు, తెలుగు దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార అర్జీలను గడువు లోపు పరిష్కరించాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్‌గా ప్రజా సమస్యలపరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై కలెక్టర్ డాఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులుతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదనివచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్‌కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జీదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్‌కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్మెంటు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో బంగారు కుటుంబాలను, మార్గదర్శకు లను ట్యాగ్ చేయడం జరిగిందన్నారు. ఉన్నత స్థితిలో ఉన్న టాప్ 10 పర్సెంట్ వాళ్ళు బాటమ్ 20 పర్సెంట్ వారిని దత్తత తీసికొని వారి ఆదాయం పెరిగేలా ఆర్థిక అసమానతలు తగ్గించేలా కృషిచేయాలని తెలిపారు. పి ఫోర్ సర్వే కార్యక్రమంను వేగవంతం చేసి బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఆగస్టు 15కల్లా జిల్లాలో ఇచ్చిన లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నగర నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా జయ కుమార్



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా ఎస్.జయ కుమార్ 102 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రంలోని తిరుపతి నగరంలో మొట్టమొదటిసారిగా బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 530ఓట్ల గాను 376 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ మంగళవారం యూత్ హాస్టల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు హోరాహోరీగా జరిగింది. పోలింగ్ అనంతరం సాయంత్రం నాలుగు గంటల ఫలితాలు వెలువడి అయ్యేంతవరకు కౌంటింగ్ జరిగింది. ఎన్నికల్లో అధ్యక్షులుగా జయ కుమార్ కు 231 పోలయ్యాయి. ప్రత్యర్థిఅభ్యర్థి ఆవుల రాఘవకు 129 ఓట్లు వచ్చాయి. 102 ఓట్ల భారీ మెజార్టీతో జయకుమార్ విజయం సాధించారు. కార్యదర్శిగా ఆవుల పాటి బుజ్జిబాబు వర్గానికి చెందిన కార్యదర్శి అభ్యర్థి గోవింద స్వామికి 127 ఓట్లు పోలు కాగా, తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు సిబ్యాల సుధాకర్ వర్గానికి చెందిన గల్లా దాముకు 237 ఓట్ల సాధించి 110ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. కోశాధికారిగా ఉప్పలపాటి శివ 234ఓట్లు రాగా, ప్రత్యర్థి బుజ్జి బాబు వర్గానికి చెందిన శ్రీనివాస్‌కు 114ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 120 ఓట్ల మెజార్టీతో యు.శివ మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సురేంద్ర, సీనియర్ జర్నలిస్టు ద్వారక, తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షులు రామనారాయణలు వ్యవహరించారు.

**మొట్టమొదటిసారిగా పోలింగ్ పద్ధతిలో...** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా తిరుపతి లాంటి ఆధ్యాత్మిక నగరంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గానికి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో పోలింగ్ హోరా హోరీగా సాగింది. ఎట్టకేలకు సిబ్యాల సుధాకర్, అవిలాల ముని కార్యవర్గం విజయం సాధించింది. దీంతో తిరుపతిలోనే నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు నూతన కార్యవర్గానికి అభినందనలతో ముంచేత్తారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యూనివర్సిటీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఆవులపాటి బుజ్జి బాబుతో క్షవర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులప్ప, ఇనుగొండ లక్ష్మణరావు, కమల్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం

**సమస్యలను పరిష్కరించడంలో అధికారులు జాప్యం**
**మండల పరిషత్ అధ్యక్షులు యువరాజ్**
**ఉత్తమ సేవలకు వైద్యాధికారికి సన్మానం**



**వి.కోట మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో ఎస్సీ ఎస్టీ మానెటరీ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది.మండల పరిషత్ అధ్యక్షులు యువరాజ్ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో సభ్యులు సమస్యలను తెలియజేస్తే ఆ సమస్యలను పట్టించుకోకుండా అధికారులు దళితుల పట్ల చిన్న చూపు చూస్తున్నారని సభ్యులు మండిపడ్డారు. ఎస్సి, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను మానిటరీ కమిటీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ ఎస్టీల కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, స్మశానాలకు భూములు కేటాయించాలని కోరారు. ప్రధానంగా ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద వర్గాలను నిలువు దోపిడీ చేస్తున్నారని వాపోయారు. మండల విద్యాశాఖ అధికారి పట్టించుకోక పోవడంతోనే ప్రైవేటు యాజమాన్యాలు పెట్రేగిపోతున్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అన్ని పథకాల అమలులో ఆ వర్గాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అందరికీ ఆరాధ్యుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భవన పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని సభ్యులకు హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న ఆవాసాల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు..దీంతో ఒక్కసారిగా సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఇంత వరకు ఏ ప్రజాప్రతినిధి చేయలేని బృహత్కార్యాన్ని మీరు చేస్తానని హామీ ఇవ్వడం ప్రజాప్రతినిధిగా మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందంటూ హర్షధ్వానాలతో ముంచెత్తారు..పట్టణ నడిబొడ్డున వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద వెలుగులు విరజిమ్మేలా ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీల గ్రామాల్లో స్మశానాలకు భూములను గుర్తించాలని తహసీల్దారుకు సూచించారు.ఎస్సీ ఎస్టీల అభివృద్ధే సమాజ అభివృద్ధని పునరుద్ఘాటించారు.ప్రభుత్వం ఆవర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు చేయూతనిస్తోందని తెలిపారు.స్వయం ఉపాధిలో అభివృద్ధి చెందేందుకు బ్యాంకర్లతో చర్చిస్తామన్నారు.రోగులకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజా మన్ననలు రూపొందుతున్న అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు. భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు గణపతి,సుబ్రమణ్యం,రామచంద్ర,శివరామ్, దొరస్వామి,వినోద్, శ్రీనివాసులు,తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల పశు వైద్యాధికారులు,అధికారులు పాల్గొన్నారు.



## శివయ్య సేవలో శిల్పారామం చైర్మన్ మంజులా రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ స్టేట్ శిల్పారామం చైర్ పర్సన్ సిహెచ్ మంజులా రెడ్డి విచ్చేశారు, వారిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ ఆలయ ప్రాంగణం వద్ద వేద పండితులు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.

## గ్రామదేవతకు దీపాల సమర్పణ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని నక్క బండ గ్రామంలో వెలి ఉండు మారెమ్మ తల్లికి ఆషాడ మాసం చివరిమంగళవారం కావడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో దీపాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికిమహిళలు ఒడి బియ్యం పోసి ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రిని సత్కరించిన సబ్ రిజిస్టర్ ఆనంద్ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట పట్టణంలో జరిగిన నవరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి అనగాని సత్య ప్రసాద్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను దుసాల్వతో ఘనంగా సత్కరించిన రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆనంద్ రెడ్డి. అనంతరం ఆనంద్ రెడ్డి మంత్రిని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ని కార్యాలయంలో ఆహ్వానించగా ఇరువురు చమత్కారంగా మాట్లాడుతూ ఇప్పుడు రాను తప్పనిసరిగా ఆకస్మికంగా సందర్శిస్తానని బదులిచ్చారు.

## ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారి సేవలో జడ్పి చైర్మన్!



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయ తీలో గల బోయ కొండ గంగమ్మను ఉమ్మడి చిత్తూరు జిల్లా, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప గారి శ్రీనివాసులు,చౌడేపల్లి జడ్పిటీసి దామోదర్ రాజు ఆషాడమాసం సందర్భంగా అమ్మవారిని దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ ఆషాడమాసం కావడం తో అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఆయనకు ఆలయ ఈఓ ఏకాంబరం స్వాగతం పలికి ఆలయ సాంప్రదాయ ప్రకారం దగ్గరుండి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనం చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరునికి కళ్యాణోత్సవం



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆరుద్ర నక్షత్రంలో రామచంద్ర యాదవ్ సుశీలమ్మ దంపతులు ఈకళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అలాగే ప్రతి నెల ఆరుద్ర నక్షత్రంలో స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తామని వారు తెలిపారు.

## హరిహర వీరమల్లు పోస్టర్ ఆవిష్కరణ

**విజయవంతం కావాలని శ్రీ వీరంజనేయిస్వామికి పూజలు..**
**చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్**



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో చిత్రం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కోటలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో చిత్రం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయలు కొట్టి విజయ దుంబిధి మోగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ దేశభక్తి, జాతీయవాదం కలగలిసిన హరిహర వీరమల్లు చిత్రం అఖండ విజయం సాధిస్తుంది. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. హరిహర వీరమల్లు టైటిల్ చూసినా, చిత్ర కథాంశాన్ని విన్నా దేశంలోని యువత దేశభక్తి ప్రబోధితంగా జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న సందేశాన్ని తెలుపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చిత్రం తప్పకుండా చూసి ఆదరించాలని దేవర మనోహర్ కోరారు.

## డీ సెట్ కౌన్సిలింగ్ రెండు రోజులు పొడిగింపు



**కార్వేటి నగరం మేజర్న్యూస్:** కార్వేటినగరం మండలం ప్రభుత్వ డైట్ కళాశాలలో 17 నుండి జరుగుతున్న డీ సెట్ కౌన్సిలింగ్ మరొక రెండు రోజులు అనగా 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని డైట్ కళాశాల ప్రిన్సిపల్ బి. వరలక్ష్మి గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న ఒక డైట్, ఒక ప్రైవేటు D.El.Ed కళాశాలలకు ప్రవేశాల కొరకు 194 సీట్లకు గాను 89 సీట్లు నింపబడ్డాయి. కనుక అర్హత గల అభ్యర్థులు వెంటనే తమ సర్టిఫికెట్లను డైట్ కార్వేటినగరంకు తీసుకొని వచ్చి వెరిఫై చేయించుకొని సీటు పొందవలసినదిగా తెలియజేయడమైనది.

## సిహెచ్ శంకర్రావు స్వాగతం పలికిన మజ్దూర్ యూనియన్



**రేణిగుంట మేజర్ న్యూస్:** సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికై మొట్టమొదటి సారిగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పర్యటన నిమిత్తం సోమవారం తిరుపతి చేరుకున్నారు. దర్శనా నంతరం మంగళవారం నాడు రేణిగుంట సిఆర్ఎస్ ను సందర్శిం చారు. సిహెచ్ శంకరరావు కి సి ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ నాయ కులు కార్మికులు ఘన స్వాగతం పలికి దుశ్శా లతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ శంకర్రావు మాట్లా డుతూ అందరూ కలిసికట్టుగా మజ్దూర్ యూని యన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని కార్మికులను కోరారు. సిఆర్ఎస్ లోని కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సి ఆర్ ఎస్ లో పనిచేస్తున్న కార్మికులకు యాభై శాతం ఇన్సెంటివ్ తగ్గకుండా అధికారులతో మాట్లాడ తాను అని కార్మికులకు హామీ ఇచ్చారు. ఆయనతోపాటు సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ ఉదయ భాస్కర్ సరోజినీ రెడ్డి, వర్క్ షాప్ డివిజ న్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి,ట్రెజరర్ రమాదేవి, సిఆర్ఎస్ ను సంద ర్శించారు వీరికి మజ్దూర్ యూనియన్ నాయకులు కార్య కర్తలు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. యూ నియన్ నాయకులు సిహెచ్ శంకర్రావుని రైల్వే స్టేషన్ నందు సాదర వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ చైర్మన్ సదాశివరెడ్డి,సెక్రెటరీ బాబు,ట్రెజరర్ముని కుమార్,ఆఫీస్ బ్యారర్స్ ముని రాదయ్య,హెడ్రీ పాల్, చంద్రనాయక్, గాండీవం,దిలీప్,మజ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డు

# తిరుపతికి రావడం సంతోషదాయకం

**రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్**

**స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సూపర్ స్వచ్ఛ లీగ్‌లో తిరుపతి కార్పొరేషన్ కి ఫైవ్ స్టార్ రేటింగ్**

**తిరుపతి జిల్లాను జీరో వేస్ట్ జిల్లాగా మార్చుదాం తిరుపతిని ఉత్తమ స్థానంలో నిలపడమే లక్ష్యం : కమిషనర్ ఎన్.మౌర్య**

**స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు కార్పొరేషన్‌కు దక్కడం తిరుపతి ప్రజలందరికీ గర్వకారణం తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ -2025 అవార్డు తిరుపతి కి రావడం ఎంతో సంతోషదాయకం అని రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు స్వచ్ఛత విజయోత్సవ సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎం.ఎల్.ఏ లు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుదీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ...తిరుపతి జిల్లాకు వివిధ హొదాలలో ఉన్నటువంటి కార్మికులకు అధికారులకు మరి మీ అందరితో కూడా సమయానికి పని చేయించడంతో పాటు అంత మంచి రిజల్ట్ రావడానికి కారణమైన మున్సిపల్ కమిషనర్ మౌర్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రతి మూడవ శనివారం ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అందరికీ పరిశుభ్రత పై అవగాహన ఉండేలా ఒక సమాచారాన్ని చేరవేసిన నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గౌ. ముఖ్యమంత్రివర్యులకు ఒక ఆలోచన వస్తే దానిని ఆచరణలో పెట్టి కార్యరూపం దాల్చేలా నిత్యం కృషి చేస్తారని తెలిపారు. మన పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. మన భావితరాలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ స్వచ్ఛభారత్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2004కు ముందు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు పారిశుద్ధ కార్మికులు బాగుండాలని, వారు ఆరోగ్యంగా ఉండేలా ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రపంచ దేశాల పర్యటనలకు వెళ్ళినప్పుడు అక్కడున్నటువంటి పారిశుద్ధ నిర్వహణను గమనించి అదేవిధంగా మన రాష్ట్రం కూడా పరిశుభ్రతను పాటించేలా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దేశంలోనే స్వచ్ఛత లో భాగంగా రాష్ట్రానికి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి మునిసిపాలిటీలకు స్వచ్ఛా సర్వేక్షన్ - 2025 అవార్డు రావడానికి శానిటరీ వర్కర్స్ చాలా కష్టపడ్డారని అందుకు నిదర్శనమే ఈ అవార్డు అని తెలిపారు. ప్రజాప్రతినిధులందరూ ముఖ్యమంత్రి అడుగుజాడల్లోనే నడుస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు తూకివాకం దగ్గర ఏర్పాటుచేసిన వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి దానిని ఇంకా మెరుగుపడేల చేయాలని చెత్త నుండి సంపద తయారు చేసే మార్గాలను అన్వేషించి పలు సూచనలు ఇచ్చారనీ అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మెరుగ్గా పనిచేసి తిరుపతి జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకురావాలని కమిషనర్ మౌర్యాకి సూచించారు. ఈరోజు తిరుపతి నగరపాలక సంస్థకి ఈ అవార్డు రావడం,ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా గర్వంగా ఉందని అన్నారు. సానిటరీ వర్కర్లు అందరూ కూడా చాలా కష్టపడుతున్నారని వారి పిల్లల భవిష్యత్తు కూడా ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. పేదరికం లేని సమాజం ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం గా నారా చంద్రబాబు నాయుడు పి-4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఈ కార్యక్రమం అమలు దిశగా బాటమ్ 20% లో ఉన్న బంగారు కుటుంబాలకు మొదటి 10 శాతం లో ఉన్న ధనవంతులైన మార్గదర్శులను ఎన్నుకొని బంగారు కుటుంబాలకు చేయూతనివ్వాలని అన్నారు. తిరుపతి నగరపాలక కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలోనే పుణ్యక్షేత్రమైన తిరుపతిని ఉత్తమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. సూపర్ స్వచ్ఛ లీగ్ లో తిరుపతి రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. పారిశుధ్యం పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. ఒక్కో వార్డుకు ప్రత్యేకంగా సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. స్వచాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని సుమారు 25 ప్రాంతాల్లో ఎక్కువగా చెత్త కుప్పలను పూర్తిగా తొలగించి మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. సఫాయి మిత్ర సురక్ష కింద పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. పారిశుధ్యం పై ప్రజల్లో మంచి అవగాహన కల్పించామని అన్నారు. తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే 250 టన్నుల చెత్త నిర్వహణ చేసి జీరో వేస్ట్ సిటీ గా మార్చుతామని అన్నారు. గార్బేజ్ ఫ్రీ సిటీ లో 7 స్టార్ రేటింగ్ సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. తూకివాకం వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ నుండి మరింత బాగా నిర్వహిస్తామని అన్నారు. రానున్న కాలంలో తిరుపతిని దేశంలోనే ఉత్తమ స్థాయిలో ఉంచేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరి సహకారంతోనే అవార్డు సాధించామని అన్నారు. ఇదే స్ఫూర్తి తో స్వచ్ఛ తిరుపతి నీ సాధించేందుకు మరింత కృషి చేస్తామని అన్నారు.

**తిరుపతి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ ...** స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు కార్పోరేషన్ కు దక్కడం తిరుపతి ప్రజలందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ అవార్డు పొందటంలో కమిషనర్ మౌర్య, పారిశుద్ధ్య సిబ్బంది కృషి ఎంతో ఉందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ద్వారా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన చెప్పారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల కిందట కపిలేశ్వర స్వామి ఆలయాన్ని శుభ్రపరిచారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో అలాగే పరిసరాల పరిశుభ్రతకూ అంతే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఆయన కోరారు. అలాగే మున్సిపల్ కార్పోరేషన్ పరిపాలన భవనాన్ని పూర్తి చేసేందుకు మంత్రి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు 28ఏళ్ళ కింద ఏర్పాటు చేసి యుజిడి వ్యవస్థ స్థానంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన అండర్ గ్రౌండ్ డ్రెయినేజి ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కోరారు. అలాగే తిరుపతిలోని ప్రైవేట్ భూములను సైతం 22ఏ లో పెట్టేశారని వీటిని తొలిగించి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు అంకిత భావంతో పని చేయాలని ఆయన కోరారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**శ్రీకాళహస్తి ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ** స్వచ్ఛ లీగ్ అవార్డు తిరుపతి నగర పాలక సంస్థ కి రావడం కమిషనర్ మరియు సానిటరీ వర్కర్స్ యొక్క కృషి ఫలితమే అని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తి తో శ్రీ కాళహస్తి మునిసిపాలిటి ని కూడా పరిశుభ్రత లో ప్రథమ స్థానం లో నిలిపేల కృషి చేస్తామని అన్నారు.

**ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు సభనుద్దేశించి ప్రసంగిస్తూ** తిరుపతి నగరపాలక సంస్థ కి ప్రతిష్టాత్మక అవార్డు రావడం చాల శుభదాయకం అని అన్నారు. ఈ అవార్డు రావడానికి నగరపాలక కమిషనర్ కి కారణమైన పారిశుధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలియజేసారు.కార్యక్రమానంతరం తిరుపతి నగరపాలక సంస్థకు ఈ అవార్డు రావడానికి ప్రధాన కారణమై,అహర్నిశలు శ్రమించినటువంటి సానిటరీ వర్కర్స్ కు జిల్లా ఇన్చార్జి మంత్రి చేతులమీదుగా మొమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి ముని కృష్ణ, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్త కళా అభివృద్ధి కార్పోరేష న్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, అర్బన్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఊక విజయ్ కుమార్, అడిషనల్ కమీనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఎస్సీ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ కుమారమ్మ, తిరుపతి జిల్లా రజక బోర్డ్ డైరెక్టర్ కరాటి చంద్ర, అధికారులు, కార్పోరేట్ లు, ప్రజా ప్రతినిధులు, శానిటరీ వర్కర్స్ లు, పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సత్యవేడు మునికృష్ణయ్య



**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా సత్యవేడు మునికృష్ణయ్యను నియమించారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు.బిజెపి జిల్లా నూతన కమిటీని సోమవారం ఎన్నుకోగా అందులో ప్రధాన కార్యదర్శులుగా ముని కిష్టయ్య, బీడీ బాలాజీ, డాక్టర్ కదిరి నరేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం పాలగుంట గ్రామానికి చెందిన సత్యవేడు మునికృష్ణయ్యను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.గతంలో ముని కిష్టయ్య సత్యవేడు మండల బిజెపి అధ్యక్షులుగా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా సేవలందించారు. బిజెపి పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ సేవలు అందించిన నేపథ్యంలో ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి వరించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి తదితరులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు మంగళవారం రాత్రి పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి.ముందుగా స్వామివారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వైభవంగా జరిగింది. సాయంత్రం తిరువీధి ఉత్సవం, భాష్యకార్ల గుడి వద్ద శాత్తుమొర నిర్వహించారు. తరువాత ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, ఉత్సవమూర్తులను, ప్రధాన కుంభాన్ని విమాన ప్రదక్షిణంగా సన్నిధికి చేర్చడం, కుంభా ఆవాహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బి.ఎన్ కండ్రిగ ఈబీసీ కాలనీలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బి. ఎన్ కండ్రిగ మండలం బి. ఎన్ కండ్రిగ ఈబీసీ కాలనీ లో వైస్సార్సీపీ సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్ మరియు మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు స్థానిక సర్పంచ్ బూదూరు వెంకటమ్మ నాయుకులతో కలిపి చంద్రబాబు ఇచ్చిన హామీలను చెప్పి చంద్రబాబు ప్రజలను ఎలా మోసం చేసారో చంద్రబాబు వల్ల ఎంత నష్టపోయారు వివరించారు. మరియు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జరిగిన సంక్షేమం అభివృద్ధి ని గుర్తు చేసారు. ఈ సందర్భంగా ఈబీసీ వాసులు జగన్ మోహన్ రెడ్డి గవర్నమెంట్ లో సంక్షేమం బాగుంది అని ఇక్కడ రోడ్లు అన్ని జగన్ గవర్నమెంట్లోనే వేసారు అని ఇప్పుడు ఎవరు పట్టించు కోవడం లేదు అని వాపోయారు నూకతోటి రాజేష్ మరియు, మణి నాయుడు మాట్లాడుతూ రాబోయేది జగన్ మోహన్ రెడ్డి గవర్నమెంటే అని మళ్ళీ జగన్ వస్తే అందరికి మంచి జరుగుతుంది అని భోరోసా ఇచ్చారు.

## సంతవేలూరులో సుపరిపాలనలో తొలిఅడుగు విజయవంతం



**సత్యవేడు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి మరియు సంక్షేమంలో దూస్సుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం అందులో నేటికీ ప్రజల ఆశీస్సుల మేరకు చేపిన విధంగా మొదటి అడుగులో భాగంగా 16 వేలకు పైగా విద్యార్థుల బంగారు భవిష్యత్ కొరకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల నియామకం %ణూజ% నోటిఫికేషన్ విడుదల, విశాఖ స్టీల్ ప్లాంట్ యాదవిధిగా కొనసాగింపు, మహిళా శక్తి లో భాగంగా దీపం -2, రాష్ట్రానికి రైల్వే జోన్ సాధించాం, ఆశ్రయాం కోసం పెన్షన్ పెంపు, అన్న కాంటీన్ కొనసాగింపు, అమరావతి నిర్మాణం మళ్ళీ కొనసాగింపు, మరుగున పడిన పోలవరం పనులు గాడిలో పేటం, స్వయం ఉపాధికోరకు వివిధ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్స్, తల్లికి వందనం, రాష్ట్ర లో పళ్ళు రోడ్డుల నిర్మాణం, పల్లె పండుగ ద్వారా గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమలు, గ్రామాలలో రెవిన్యూ సాధాస్సులు, వాట్సాప్ సేవలు, మాత్స్యకర సేవలు, 50 మెట్రిక్ టనుల ధాన్యం కొనుగాలు, అభివృద్ధిలో భాగంగా రెన్యు ఎనర్జీ, LG, ఇండోసోల్, లులు వంటి ప్రముఖ పెట్టుబడి సంస్థకు స్వాగతం తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగల కల్పన జరిగింది అని తెలియ జేశారు.

# పంటల వివరాలపై సమగ్రంగా శాటిలైట్ సర్వే

**ల్యాండ్ రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ**
**47 లక్షలకు పైగా 'అన్నదాత సుఖీభవ' లబ్ధిదారుల ఈకేవైసీ పూర్తి**
**వ్యవసాయం-అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రమంతటా ఏ సర్వే నెంబర్ భూమిలో ఏ పంటలు పండిస్తున్నారనే పంటల వివరాలు శాటిలైట్ సర్వే ద్వారా సేకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి సచివాలయం నుండి వ్యవసాయం అనుబంధ రంగాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ చాంబర్ నుంచి పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైంద న్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారం, శాటిలైట్ సర్వే సమాచారం సరిపోల్చాలని స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో ఒకే తరహా పంటలు వేసేలా రైతులకు దిశా నిర్దేశం చేయాలని చెప్పారు. రైతు సేవా కేంద్రం నుంచి ఈ మేరకు నిరంతరం సూచనలు, సహకారం వారికి అందించాలన్నారు. రీసర్వే అనంతరంరెవెన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత వ్యవసాయ రికార్డులు కూడా నవీకరించాలని అధికారులను ముఖఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. నాలుగు గంటలకు పైగా వ్యవసాయం-అనుబంధ రంగాలపై లోతైన చర్చ జరిపి రైతులకు మేలు చేసేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, జలవనరుల శాఖ అధికారులతోనూ సమీక్ష నిర్వహించి నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు.

**రైతులకు సహకారానికి ఏఐ చాట్ బోట్...** పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్‌బోట్ వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని వారికి అందేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటి వరకూ 47,41,792 మంది రైతుల వివరాలతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసీ పూర్తయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందాలని ముఖ్యమంత్రి సూచించారు.

**సాగునీటి సంఘాలతో నేరుగా మాట్లాడతా...**

వ్యవసాయరంగం అభివృద్ధికి తాను అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని... త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశాలు సైతం నిర్వహించి వారితో నేరుగా మాట్లాడతానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్ సీజన్‌లో దక్షిణ కోస్తాలోని కొన్ని జిల్లాలు మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్‌లలో ప్రధాన ప్రాజెక్టులు నిండుగా ఉన్నాయని.. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కూడా పెరిగిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రాష్ట్రంలో 9.90 లక్షల హెక్టార్లలో వివిధ పంటల సాగు జరుగుతోందని చెప్పారు. అయితే, వర్షాధారంగానే పంటలు పండించేలా పంట కాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనిని సంబంధించి అవసరమైతే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు రైతులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. సీజన్ కాలాన్ని ముందుకు తీసుకురాగలిగితే తుపాన్లు, భారీ వర్షాల నుంచి రైతులు పంట నష్ట పోకుండా జాగ్రత్త పడొచ్చని, అదే సమయంలో మరో పంటకు అవకాశం ఉంటుందని చెప్పారు. కరవు అనే మాట ఉండకూడదని, సమృద్ధిగా కురుస్తున్న వర్షపునీటి సద్వినియోగం ద్వారా ప్రాజెక్టుల నుంచి అతి తక్కువ నీటిని వాడుకునేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

**ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గాలి**

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగిస్తున్నారని... ఈ కారణంగా భూసారం తగ్గిపోతోందని... ఎరువులు, పురుగు మందులు ఏమేరకు వాడాలో రైతులకు వివరించి... వాటిని అధికంగా వినియోగించకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి సేద్యం దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 36.71 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, అంతకుముందు ఏడాదితో 12 శాతం మేర తగ్గిందని అధికారులు వెల్లడించారు. అలాగే, 2024-25లో 1,733 మెట్రిక్ టన్నుల పురుగుమందులు రాష్ట్రంలో వినియోగం జరిగిందన్నారు. అయితే, ఆర్గానిక్-బయో ఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. వరిలో కలుపు మొక్కల నివారణలో ప్రమాదకరమైన కెమికల్స్ వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అధికారులు తెలుపగా, ఎక్కడెక్కడ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయో సమాచారాన్ని సేకరించాలని... కేసులు ఎక్కువ నమోదవుతున్న చోట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఆర్గానిక్ సర్టిఫికేషన్‌తో అధిక ఆదాయం...**

పురుగు మందులు, ఎరువులు వినియోగించకుండా పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇస్తే ఆయా ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేష న్‌కు సంబంధించి టాటాతో త్వరలో ఒప్పందం చేసుకునేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఎన్‌పీఓపీ సర్టిఫికేషన్లతో జపాన్, తైవాన్ లాంటి దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయవచ్చన్నారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్‌తో పండ్లను 130 దేశాలకు ఎగుమతి చేసే అవకాశం లభిస్తుంద న్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి, మిర్చి లాంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చూడాలన్నారు. దేశీయంగా డిమాండ్ లేని ఉత్పత్తులను సర్టిఫికేషన్ ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**నిరంతరం క్రాప్ హెల్త్ మోనిటరింగ్...** రాష్ట్రంలో క్రాప్ హెల్త్ మోనిటరింగ్ నిరంతరం జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం 42 ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా భూగర్భజలాలు పెరిగేలా చూడాలని, 1000 టీఎంసీల మేర భూగర్భజలాలు ఉండాలనేది మన లక్ష్యమని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే కాలువలను పూడిక తీయించి అంతరాయం లేకుండా ప్రవాహాలు వెళ్లేలా చూడాలన్నారు.

**పొగాకు, మామిడి కొనుగోళ్లపై కలెక్టర్లకు ఆదేశాలు**

ఈ సీజన్‌లో వ్యవసాయ అధికారులను ఇతర వ్యవసాయేతర విధులకు వినియోగించొద్దని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. హెచ్డీ బర్లీ, మ్యాంగో రైతులకు చెల్లింపులపైనా సీఎం మాట్లాడారు. మార్క్‌ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆగస్టు 20 లోగా హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తోతాపురి మామిడి కొనుగోళ్లపై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోగా మామిడి రైతులకు కూడా డబ్బులు చెల్లించాలని చెప్పారు. విలువ జోడింపులో భాగంగా కవర్ బ్యాగుల్లో పండించిన తోతాపురి మామిడి పళ్ల నాణ్యతను సీఎం పరిశీలించారు. టేబుల్ వెరైటీ పండించడం ద్వారా దేశీయంగా, పల్ప్ లాంటి ఉత్పత్తులతో విదేశాలకు ఉత్పత్తులు పంపేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల నుంచి కొనుగోళ్లు జరపని కంపెనీలపైనా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

**సూక్ష్మ సేద్యమే గేమ్‌చేంజర్...** ఉద్యాన పంటలకు సూక్ష్మ సేద్యం గేమ్ చేంజర్ అవుతుందని... ప్రస్తుతం 16.17 లక్షల హెక్టార్లలో దీని కింద సాగువుతుందని... మరింత విస్తరించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నీళ్లు లేని చోట మైక్రో ఇరిగేషన్, నీటి వనరుల లభ్యత అధికంగా ఉన్న చోట్ల ఫ్లడ్ ఇరిగేషన్ అమలుకు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమలో సూక్ష్మ సేద్యంతో పాటు కాలువల ద్వారా నీరిస్తే రైతులకు మరింత లాభదాయకంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చిట్టచివరి ఆయకట్టువరకు నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలన్నారు.

**అపార్ట్‌మెంట్ల చెంతకు మొబైల్ రైతుబజార్లు**

వ్యవసాయం-అనుబంధ ఉత్పత్తులు నగరాల్లో ఇంటి ముంగిటకు తీసుకువెళ్లి నేరుగా రైతులే విక్రయించేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాల దగ్గర విక్రయాలకు అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగకుండా, తగ్గిపోకుండా ఈ ప్రక్రియ ఉపకరిస్తుందన్నారు. అలాగే అన్ని నియోజకవర్గ కేంద్రాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో మొబైల్ రైతు బజార్లు ప్రవేశ పెట్టాలని చెప్పారు. 30 రోజుల్లోగా దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు

**నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సబ్సిడీ...**

మెరుగైన ఆదాయం వచ్చే వాణిజ్య పంటలను రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్తత్పుల నాణ్యత విషయంలో రాజీ లేదని... ఉత్పత్తుల నాణ్యత అంతర్జాతీయ ఎగుమతులకు తగ్గట్టు ఉండాలన్నారు. చికెన్ వ్యర్థాలను ఫీడ్‌గా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే ఆక్వా రైతులకే సబ్సిడీ విద్యుత్ అందించే అంశాన్ని పరిశీలించాల న్నారు. సముద్రంలో మత్స్య సంపద ఏ ప్రాంతంలో ఎక్కువ లభిస్తుందో మత్స్యకారులకు యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. సముద్రంలో ఉత్పత్తయ్యే సీవీడ్ ఎక్కువ మంది సాగు చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగించడంతో పాటు, బయో ఫ్యూయల్‌గా కూడా సీవీడ్‌ను వినియోగించేలా అధ్యయనం జరగాలని చెప్పారు. ఉద్యానరంగంతో సమానంగా పశుపోషణకు, ఆక్వా ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. లైవ్ స్టాక్‌లో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ఇకపై ప్రత్యేకంగా సమీక్షిస్తానని అన్నారు.

**కోకో ముంజ్‌పై ముఖ్యమంత్రి ప్రశంసలు**

సమీక్షలో కొబ్బరితో తయారు చేస్తున్న 'కోకో ముంజ్' సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం-అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు

## మాజీమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**ఓజిలి,మేజర్‌న్యూస్:** వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి



రామచంద్రారెడ్డి రెడ్డిని మంగళ వారం తిరుపతిలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. ఆయన వెంట వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కొండూరు రవీంద్ర రాజు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండలం రాచపాలెం గ్రామానికి చెందినకొండూరు రవీంద్ర రాజుకు బీజేపీ జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది. భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా కొండూరు రవీంద్ర రాజును జిల్లా పార్టీ అధిష్టానం ఎంపిక చేశారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవీంద్ర రాజు 1986లో బీజేపీలో క్రియాశీలకంగా



సభత్వం పొందారు. అప్పటి నుండి పార్టీ మారకుండా పార్టీ అభివృద్ధి కృషి చేశారు. గతంలో మూడు పర్యాయలు ఓజిలి మండల పార్టీ అధ్యక్షులుగా పదవి భాద్యతులు నిర్వహించడం జరిగింది. జిల్లా పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి జల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా ఎంపిక చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## బిజెపి జిల్లా కార్యవర్గంలో రొంపిచర్ల నాయకులకు చోటు

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా బీజేపీ కార్యవర్గంలో రొంపిచెర్ల నాయకులకు చోటు లభించింది. చిత్తూరు జిల్లా





బీజేపీ అధ్యక్షుడు ఎస్.జగదీశ్వర్ నాయుడు పలువురికి జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించారు. రొంపిచెర్ల మండలం, గానుగ చింత గ్రామపంచాయతీలోని చల్లంపల్లికి చెందిన వెంకటరమణ నాయుడు, అలాగే కల్లావారి పల్లె కి చెందిన ఇంద్రాణి కి బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి బీజేపీ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పార్టీ ఆదేశానుసారంగా, పార్టీ నియమ నిబంధనలకు లోబడి నడుచుకుంటామని తెలిపారు. బీజేపీ పార్టీ జిల్లా కార్యవర్గంలో తమకు అవకాశం కల్పించేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.